Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, 2 ఏప్రిల్, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## జర్మనీ యువతిపై లైంగిక దాడి!

హైదరాబాద్‌లో స్నేహితుడితో కలిసి మార్కెట్‌కు బయలుదేరిన యువతి

లిఫ్ట్ ఇస్తానని నమ్మించి దారుణానికి ఒడిగట్టిన కారు డ్రైవర్

కారులో నుంచి కిందకు దూకి పోలీసులను ఆశ్రయించిన యువతి

పోలీసుల అదుపులో నిందితుడు



**మహేశ్వరం:** ఏప్రిల్ 1/జర్మనీ దేశానికి చెందిన యువతిపై ఓ కారు డ్రైవర్ లైంగికదాడి చేశాడు. రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్‌కు చెందిన శ్రీమంగళగిరి శరత్‌చంద్రచౌదరి 2024లో ఇటలీలోని మెస్సినా విశ్వవిద్యాలయంలో డేటా అనాలిటిక్స్‌లో బ్యాచిలర్ డిగ్రీలో చేరాడు. అక్కడ జర్మనీ విద్యార్థినితో శరత్‌చంద్రకు స్నేహం ఏర్పడింది. ఆ స్నేహం కారణంగా జర్మనీ యువతి ఇండియాలో ప్రసిద్ధి చెందిన కట్టడాలు, నిర్మాణాలతో పాటు ఇక్కడి సంప్రదాయాలను తెలుసుకునేందుకని మార్చి 4న హైదరాబాద్‌లోని శరత్‌చంద్రచౌదరి ఇంటికి వచ్చింది. శరత్‌చంద్రతో కలిసి ప్రతిరోజు పలు ప్రాంతాలను సందర్శిస్తున్నది. ఈ క్రమంలోనే సోమవా రం సాయంత్రం కూరగాయల మార్కెట్‌కు శరత్‌చంద్రతో కలిసి బయలుదేరింది. మార్గమధ్యంలో యాకుత్‌పురా ఎస్ఆర్‌టీ – మిగతా 2వ పేజీలో



# అటు ఊరుకోం

## ఒక్క అంగుళాన్నైనా వదులుకోం!

### 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టొద్దు..

### హైదరాబాద్ జీవవైవిధ్యాన్ని దెబ్బతీయొద్దు.. హెచ్‌సీయూ వద్ద విద్యార్థుల నిరసన

### మద్దతు తెలిపిన బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీతో పాటు వామపక్ష నేతల అరెస్ట్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 1:** 'హెచ్‌సీయూ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టొద్దు.. హైదరాబాద్ జీవ వైవిధ్యాన్ని దెబ్బతీయొద్దు.. మాకు ఒక అంగుళం ఎక్కువ వద్దు.. అలాగని ఒక అంగుళం తక్కువైనా మేం ఒప్పుకోం.. హెచ్‌సీయూ భూముల జోలికి ప్రభుత్వం రావొద్దు.. మేం ఏమా త్రం వెనక్కి తగ్గం. భూములు కాపాడుకునేందుకు శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై కేసులు బనాయించడం దుర్మార్గం. సర్కార్ ఆ కేసులన్నింటినీ ఎత్తివేయాలి..' అంటూ నినదిం చారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలి పరిధిలోని 400 ఎకరాల భూముల విక్రయ వివాదంపై విద్యార్థి లోకం, విద్యార్థి సంఘాలు తీవ్రంగా స్పందిస్తున్నాయి. భూములను కాపాడుకునేందుకు వి ద్యార్థులు చేపడుతున్న నిరసన కార్యక్రమాలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ ) గేట్ ఎదుట మంగళవారమూ విద్యార్థులు నిరసన చేపట్టారు. వారికి మద్దతు పలికేందుకు బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీతో పాటు వామ పక్షాలకు చెందిన నేతలు హెచ్‌సీయూకు చేరుకున్నారు. ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేస్తూ యూనివర్సిటీలోకి దూసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. 50 మం దికిపైగా విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థులను బలవంతంగా వాహనాల్లోకి ఎక్కించా రు. అనంతరం వారిని మాదాపూర్, కొల్లూ రు, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లకు తరలించారు. దీంతో హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. వెంటనే పోలీస్ ఉన్నతాధికారులు అ ప్రమత్తమై హెచ్‌సీయూ వద్దకు భారీగా భద్రతా బలగాలను మోహరింపజేశారు.

**కేసులు దుర్మార్గం..ఆర్ట్స్ కాలేజీ వద్ద విద్యార్థుల డిమాండ్**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ – మిగతా 2వ పేజీలో

## అభివృద్ధి పేరిట విధ్వంసం

భూముల విక్రయం పేరుతో మూటల వేట

పేదల ఇండ్లపైకి.. మూగజీవాల పైకీ బుల్డోజర్లు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2 లో



# అటు ఊరుకోం

## ఒక్క అంగుళమైనా తీసుకోం!

### ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్న భూములను గత ప్రభుత్వం ఎందుకు కాపాడలేదు

### అన్యాక్రాంతమైన భూమిని పోరాడి సాధించాం.. వర్సిటీది కాదు: డిప్యూటీ సీఎం భట్టి

### విద్యార్థుల ముసుగులో బీఆర్ఎస్ అరాచకం: మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఏప్రిల్ 1:** అబద్ధాల మీదనే బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు కంచ గచ్చిబౌలి భూముల విషయంలో అడ్డగోలుగా వ్యవహరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నాయని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి (హెచ్‌సీయూ) సంబంధించిన ఇంచు భూమిని కూడా ప్రజా ప్రభుత్వం గుంజు కోలేదని మంత్రులు స్పష్టం చేశారు. ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన రాష్ట్ర సంపదను న్యాయస్థానంలో పోరాడి విజయం సాధించి.. తిరిగి ప్రజలకు ఆస్తిగా ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు పట్టించుకోని ఈ భూముల వ్యవహారంపై ఇప్పుడు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూమిని వెనక్కి తెచ్చుకోవాలనే ప్రయత్నం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చేయలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే.. కంచ గచ్చిబౌలి భూములపై స్వాధీనం చేసుకున్నామని భట్టి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 'హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఇంచు భూమిని కూడా ప్రజా ప్రభుత్వం గుంజు కోలేదు. కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించింది కాదు. ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన రాష్ట్ర సంపదను న్యాయస్థానంలో పోరాడి విజయం సాధించి.. తిరిగి ప్రజలకు ఆస్తిగా ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చింది. హెచ్‌సీయూకి కేటాయించిన 534.28 ఎకరాల భూమిని 2004 ఫిబ్రవరి 3న రెవెన్యూ అధికారులకు అప్పగించగా, వారు గోపన్‌పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 36 లో 191.36 ఎకరాలు సర్వేనెంబర్ 37 లో 205.20 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివ ర్సిటీకి అప్పగించి భూ బదలాయింపు చేసుకున్నారు. భూ బదలాయింపు జరిగిన తర్వాత అప్పటి ప్రభుత్వం కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమిని బిల్లీ రావు ప్రాతినిథ్యం వహించిన ఐఎంజీ ఫ్లోరిడాకు చెందిన ఐఎం జీ భారత్ అనే క్రీడా నిర్వహణ సంస్థకు కేటాయించారు. ప్రభుత్వం ఒప్పందం మేరకు ఆ భూమిలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకపోవడంతో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజా శ్రేయస్సుకు వ్యతిరేకంగా కోట్లాది విలువైన 400 ఎకరాల భూమిని ఐఎంజీ భారత్‌కు కేటాయించడాన్ని రద్దు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని ఐఎంజీ భారత్ సవాల్ చేస్తూ హైకోర్టులో డబ్ల్యూపీ – మిగతా 2వ పేజీలో



## సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

- కార్యక్రమాన్ని పండగలా నిర్వహించాలి
- కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు
- రేషన్ షాపులకు చేరిన సన్నబియ్యం

**హైదరాబాద్, ఏప్రిల్ 1:** రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. మంగళవారం అన్ని జిల్లాల్లోని రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేశారు. ఉగాది పండగను పురస్కరించుకుని మార్చి 30న సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.. జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి – మిగతా 2వ పేజీలో



# రైతులకు కన్నీళ్లే మిగిలాయి!

10 లక్షల మందితో ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ సభ!

కనీవినీ ఎరుగని విధంగా రజతోత్సవం

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టనున్న కేసీఆర్

ఎర్రవల్లిలో ఉమ్మడి వరంగల్ నాయకులతో కేసీఆర్ సమావేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 1:** ఏప్రిల్ 27న ఎల్కతుర్తిలో కనీవినీ ఎరుగని విధంగా రజతోత్సవ మహాసభను నిర్వహిస్తామని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ఈ సభను 10 లక్షల మందితో నిర్వహించేందుకు ఏర్పా ట్లు చేయాలని పార్టీ నేతలకు సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో తన ఫాంహౌస్‌లో మంగళవారం కేసీఆర్ సమావేశమయ్యారు. సభ విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని నేతలకు కేసీఆర్ సూచించారు. సభ బాధ్యతను ఆ జిల్లా నాయకులకే అప్పగించారు. భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. వేసవి కాలం కావడంతో సభకు హాజరయ్యే వారికి చిన్నపాటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. అందుకోసం 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల నీళ్ల బాటిళ్లు అందుబాటులో ఉంచాలని నాయకులతో కేసీఆర్ చెప్పారు. రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని కేసీఆర్ అన్నారు. సభకు ప్రజలే స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు వెల్లడించారు. కాగా కాంగ్రెస్ పాలన వింతగా ఉన్నదని, మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయని కేసీఆర్ వ్యాఖ్యానించారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని పార్టీ శ్రేణులతో అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని కేసీఆర్ ఆవేదన వ్యక్తం – మిగతా 2వ పేజీలో

## హెచ్‌సీయూ భూమిని కాపాడాలి!

ఆ 400 ఎకరాలు సెంట్రల్ యూనివర్సిటీవే

వేలం నిర్ణయాన్ని తక్షణమే వెనక్కితీసుకోవాలి

రాజ్యసభలో భూముల అంశాన్ని లేవనెత్తిన ఎంపీ డా.కే లక్ష్మణ్

లోక్‌సభలోనూ భూముల విషయాన్ని ప్రస్తావించిన బీజేపీ ఎంపీలు

ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకోవాలని కేంద్ర విద్యాశాఖ, అటవీశాఖ మంత్రులకు వినతి



**హైదరాబాద్, ఏప్రిల్ 1:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మేందుకు ప్రయత్నించడాన్ని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ తీవ్రంగా ఖం డించారు. మంగళవారం రాజ్యసభలో అం శంపై ఆయన మాట్లాడారు.. హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయానికి 1974లో విద్య, పరిశోధనల కోసం ఈ 400ఎకరాల భూమి కేటాయించబడిందన్నారు. ప్రభుత్వాలు అనే క సందర్భాల్లో విశ్వవిద్యాలయ భూములను ఇతర ప్రాజెక్టుల కోసం తీసుకుపోయాయని – మిగతా 2వ పేజీలో

# ఇటు ఉపేక్షించం

(మొదటి పేజీ తరువాయి)

నంబర్ 24781 ద్వారా రిట్ పిటిషన్ దాఖలు చేశా రు. ఐఎంజీ భారత్ వేసిన రిట్ పిటిషన్‌పై అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వపరంగా వాదనలు వినిపించారు' అని వివరించారు.

### భూములను ప్రభుత్వం కాపాడింది..

'కోట్లాది విలువైన ఈ భూమి ప్రైవేటు వ్యక్తి చేతుల్లోనే ఉంటే మరోరకంగా గత పాలకులు వారి చేతుల్లోకి తెచ్చుకోవాలనే కుట్రతోనే న్యాయస్థానం లో గట్టిగా కొట్లాడలేదు. ఆ భూమి ప్రైవేటు వ్యక్తి చేతుల్లోకి పోనివ్వకుండా ప్రజలకు సంపద సృష్టించే ఆస్తిగా ఇవ్వాలని నిర్ణయం తీసుకొని మంచి న్యాయ వాదులను నియామకం చేశాం. న్యాయస్థానంలో భూమిని రాష్ట్రానికి తీకొచ్చాం. ఇది ప్రజల విజయం. ప్రైవే ట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన వేల కోట్ల విలువైన భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా ఇచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని శభాష్ అని ప్రశంసించాల్సిన ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉంది. గత పాలకుల మాదిరిగా ప్రజా ప్రభుత్వం స్పందించకుంటే వేలాది కోట్ల విలువైన 400 ఎకరాల భూమి ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతం అయ్యి ఉండేది కాదా? అని భట్టి విక్రమార్క నిలదీశారు. 'ప్రైవేటు వ్యక్తి నుంచి తీసుకువచ్చిన భూమిని రాష్ట్ర ప్రజలకు ఆస్తిగా సృష్టించాలని, లక్షల మంది నిరుద్యోగ యువతీ, యు వకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తాపత్రయంతో రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి అప్పగించామే తప్ప ఇందులో ఎవరికీ ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదు. ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి హైటెక్ సిటీలో ఫేస్ 1, ఫేస్ 2కి పునాదులు వేయడం వల్లనే హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడంతో అనేక ఐటీ సంస్థలు నగరానికి వచ్చి కంపనీలు పెట్టడం వల్ల లక్షల మంది యువతకు ఉద్యోగాలు దొరికాయి. 400 ఎకరాల్లో సంపద సృష్టించడం యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలన్న ఆలోచనతో దాని అభివృద్ధి చేస్తున్నామే తప్ప ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి స్వార్థం లేదు. టీజీఐఐసీ తయారు చేసిన డ్రాఫ్ట్ లేఔట్ లో ఈ భూముల్లో ఉన్న న్యాచురల్ రాక్ ఫార్మేషన్స్, దానిలో భాగంగా మష్‌మ్ రాక్‌ను కాపాడడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడంలో భాగంగా ఈ ప్రాంతాలను లే అవుట్ నుండి మినహాయించాం. పొల్యూషన్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ ఉండాలని పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది' అని భట్టి చెప్పారు. అని భట్టి చెప్పారు.

### విద్యార్థుల ముసుగులో అరాచకం: పొంగులేటి

హెచ్‌సీయూ భూ అంశంపై రాద్ధాంతం చేస్తున్నవారికి హైరైజ్ భవనాలకు అనుమతి ఇచ్చేటప్పుడు పర్యావరణం గుర్తుకు రాలేదా? అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. విద్యార్థుల ముసుగులో బీఆర్ఎస్ వ్యక్తులు అరాచకం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఈ భూముల్లోని జంతువులు, పక్షులకు ఎలాంటి హాని జరగలేదన్నారు. జంతువులు చనిపోయినట్లు సోషల్ మీడియాలో చూపుతున్న చిత్రాలు పాతవని మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులేనని చెప్పారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూముల్లోని బండరాళ్లు, చెరువులకు ఎలాంటి నష్టం జరగనీయమని మంత్రి పేర్కొన్నారు.

### పనులకు అడ్డుతగిలితే ఎవ్వరినీ వదలం: శ్రీధర్‌బాబు హెచ్చరిక

'కంచె గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లోని 400 ఎకరాల భూమి ముమ్మాటికి ప్రభుత్వ ఆస్తి. బీఆర్ఎస్, బీజేపీ తమ స్వార్థ రాజకీయాల కోసం కావాలనే అందర్నీ తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇది వారికి తగదు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా రాజకీయాలు చేయడం మంచిది కాదు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ఒక్క ఇంచు భూమిని కూడా ప్రభుత్వం కబ్జా చేయలేదు. ఇప్పటివరకు ఒక్క ఎకరం భూమిపై కూడా యూనివర్సిటీకి చట్టబద్ధ హక్కులు లేవు. ఈ సమస్యను పరిష్కరించాలని యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది ఎప్పటి నుంచో కోరుతున్నారు. కానీ.. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు పట్టించుకోలేదు. ఇప్పుడేమో పనిగట్టుకొని మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించబోం' అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మండపడ్డారు. 'వారం రోజుల కిందట యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌తో మేం ప్రత్యేకంగా సమావేశమ య్యాం. వారి విజ్ఞప్తి మేరకు మా ప్రభుత్వం యూనివర్సిటీకి భూములపై నిబంధనల ప్రకారం చట్టబద్ధ హక్కులు కల్పించేందుకు చొరవ తీసుకున్నాం. వాస్తవం తెలుసుకోవాలి. 2003లో అప్పటి ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని మేం అధికారంలోకి వచ్చాకా సరిదిద్దాం. మా పనులకు అడ్డు తగిలితే ఎవ్వరిని వదలం' అని మంత్రి శ్రీధర్‌బాబు హెచ్చరించారు.

# అటు ఊరుకోం

(మొదటి పేజీ తరువాయి)

(హెచ్‌సీయూ) భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టొద్దని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, పీడీఎస్‌యూ (వీ) నేత విజయ్, పీడీఎస్ యూ నాయకుడు నవీన్ డిమాండ్ చేశారు. భూములను కాపాడుకునేందుకు ఆందోళన చేపట్టిన విద్యార్థులపై కేసులు పెట్టడం దుర్మార్గమని, వారందరిపై కేసులు ఎత్తివేయా లని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైద రాబాద్‌లోని ఉస్మానియా వర్సిటీ పరిధిలో ని ఆర్ట్స్ కాలేజీ ఎదుట మంగళవారం బీఆర్ ఎస్వీ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్ యూ (వీ), పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. ఆయా సంఘాల నేతలు ర్యాలీగా తార్నాకా వైపు వెళ్తున్న క్రమంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత నెలకొన్నది. పోలీసులు పలువురు విద్యార్థి నేతలను అరెస్ట్ చేశారు. వారి అరెస్టులను ఖం డిస్తూ విద్యార్థి సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మా ట్లాడుతూ.. ఓయూలో నిరసనలు, దీక్షలు చేపట్టవద్దని వర్సిటీ జారీ చేసిన అప్రజాస్వామిక సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవా లని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు ఆక్సిజన్‌ను అందిస్తున్న హెచ్‌సీయూ భూముల ను అమ్మాలని చూస్తే, జీవవైవిధ్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. బుల్డోజర్లను అడ్డుకునేందుకు యత్నించిన విద్యార్థుల పట్ల పోలీసులు కర్కశంగా వ్యవహరించారని మండిపడ్డారు. విద్యార్థినులను సైతం అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్లలో ఉంచి ఇబ్బందులకు గురిచేయడంపై ధ్వజమెత్తారు. శాం తియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై కేసులు బనాయించడాన్ని సహించబోమని హెచ్చరించారు.

### బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధుల గృహనిర్బంధం

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయొద్దని ఉద్యమిస్తున్న విద్యార్థులకు మద్దతు ఇచ్చేందుకు వర్సిటీకి బయల్దేరబోతున్న పలువురు బీజేపీ నేతలు, ప్రజాప్రతినిధులను మంగళవారం పోలీసు లు గృహ నిర్బంధం చేశారు. ఇప్పటికే ఆ భూములు ఎవరివనే అం శంపై బీజేపీ నిజనిర్ధారణ కమిటీ వేసింది. ఈ నేపథ్యంలోనే పోలీసులు హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు చేరుకుని బీజేపీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, సూర్యనారాయణ గుప్తా, పార్టీ రాష్ట్ర నేత కాసాని గణేశ్, బంజారాహిల్స్‌లోని బీజే పీ ఎల్పీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నివాసంలో ఆయన్ను గృహ నిర్బంధం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు ఎమ్మెల్యేలకు మ ధ్య వాగ్వాదం జరిగింది. పోలీసులు ఎమ్మె ల్యే పాయల్ శంకర్‌తో పాటు పలువురు నేతలను ముందస్తుగా అరెస్ట్ చేశారు.

### రాష్ట్రంలో అరాచక పాలన : ఎల్పీ ఎమ్మెల్యే ఏలేటి

రాష్ట్రంలో నిర్బంధ, అరాచక పాలన సాగుతున్నదని బీజేపీ ఎల్పీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. పోలీసులను తనను గృహ నిర్బంధం చేయడాన్ని తప్పుపడుతూ ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా కోసమే ప్రభుత్వం హెచ్‌సీయూ భూములు విక్రయించేందుకు సిద్ధమైందని ఆరోపించారు. రూ.40వేల కోట్ల విలువైన భూములను రూ.20 వేల కోట్లకే అమ్మేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. హెచ్‌సీయూ విషయంలో బీఆర్ఎస్ కూడా దొంగ ఏడుపు ఏడుస్తోందని విమర్శించారు.

### కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి వద్ద కూడా..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు మంగళవారం ఉ దయం హెచ్‌సీయూ వద్దకు వెళ్తారని అంచ నా వేసిన పోలీసులు వారి ఇండ్ల వద్దకు చేరుకున్నారు. వారు ఇంటి నుంచి బయటకు రాకుండా గృహనిర్బంధం చేశారు.

## అభివృద్ధి పేరిట విధ్వంసం

**హైదరాబాద్, ఏప్రిల్ 1:** సర్కార్ హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో ప్రజల ఇండ్లు కూల్చివేస్తున్నది. భూముల విక్రయం పేరిట హెచ్‌సీయూలో పక్షుల గూళ్లను తొల గిస్తున్నది. నోరున్న జనంతో పాటు నోరు లేని మూగజీవాల మీదకూ బు ల్డోజర్‌ను వదులుతున్నది. హైడ్రా.. మూసీ.. భూముల విక్రయం పేరిట.. అభివృద్ధి పేరిట విధ్వంసం సృష్టిస్తున్నది.' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంగళవారం హెచ్‌సీయూ భూముల విక్రయ వివాదంపై 'ఎక్స్' లో ఓ పోస్ట్ పెట్టారు. 'పంటలు ఎండుతున్నాయి. సాగునీరు లేదంటూ రైతుల గోస పడుతున్నారు. సర్కార్ మాత్రం బుల్డోజర్ రాజకీయాలకు తెరతీసింది. ప్రభుత్వ తీరుతో ఇప్పుడు వన్యప్రాణాల హాహాకారాలు చేస్తున్నాయి' అంటూ రాసుకొచ్చారు. భావిత రాల వెలుగులైన విద్యార్థులకు చదువులు చెప్పే చోట విధ్వంసం సిగ్గు చేటని ధ్వజమెత్తారు. 'ప్రజలను పాలించే నాయకుడివా? లేదంటే భూములను చెరబట్టే రియల్ ఎస్టేట్ మధ్యవర్తివా ?' అంటూ సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ ఘాటు విమర్శలు చేశా రు. 'ఫుట్‌బాల్ ఆడేందుకు వెళ్లి.. భూములను చెరబడతావా ?' అంటూ నిలదీశారు.

## జర్మనీ యువతిపై లైంగిక దాడి!

(మొదటి పేజీ తరువాయి)

కాలనీకి చెందిన డ్రైవర్ మొహమ్మద్ అబ్దుల్ అస్లాం(25) కారులో వచ్చాడు. అప్పటికే కారులో ఆరుగురు మైనర్ బాలురు ఉన్నా రు. వీరంతా తొమ్మిది నుంచి 16 ఏళ్ల లోపు వారు. జర్మనీ యువతిని అస్లాం ఎక్కడికి వెళ్తున్నారంటూ ఆప్యాయంగా పలకరించి, లిఫ్ట్ ఇస్తానని నమ్మించాడు. దీంతో యువతితో పాటు ఆమె స్నేహితుడు కారులో కూ ర్చున్నారు. కారును చంద్రాయణగుట్ట వైపు తీసుకెళ్లిన అస్లాం పెట్రోల్ పంపులో పెట్రోల్ కొట్టించి, పలు ప్రాంతాల్లో తిప్పుతూ పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మామిడిపల్లికి తీసుకెళ్లాడు. మైనర్లను ఫోన్‌లో సెల్ఫీలు దిగమన్న అస్లాం.. శరత్‌చంద్రతోపాటు కారులో నుంచి వారిని కిందకు దించాడు. కారులో ఒంటరిగా ఉన్న యువతిని నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. అనంతరం యువతితో సహా మైనర్ల వద్దకు కారులో వచ్చి, వారిని కారులో ఎక్కించుకొని తీసుకెళ్తుండగా యువతి బయటకు దూకింది. పోలీసులను ఆశ్రయించి, అస్లాం అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. కాగా గతంలో నిందితుడు దుబాయ్‌లో కారు డ్రై వర్‌గా పని చేసినట్లు పోలీసులు గుర్తించారు. యువతిపై అత్యాచారం చేయాలనే ఉద్దేశంతోనే లిఫ్ట్ ఇచ్చాడని విచారణలో వెల్లడైంది.

## భూముల విక్రయంపై హైకోర్టులో పిల్

### నేడు అత్యవసర విచారణ.. రాష్ట్రప్రభుత్వానికి షాక్

**హైదరాబాద్, ఏప్రిల్ 1:** ప్రభుత్వం కంచ గచ్చిబౌలి భూముల విక్రయానికి రంగం సిద్ధం చేస్తున్న నేపథ్యంలో మంగళవారం తెలంగాణ హైకోర్టులో ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. భూముల వేలాన్ని అడ్డుకుని, ఆ భూమిని నేషనల్ పార్క్‌గా ప్రకటించాలని కోరుతూ 'వట ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. 'పిల్‌పై అత్యవసర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది' అని పిటిషనర్ల తరఫు న్యాయవాది అభ్యర్థించగా.. వెంటనే ధర్మాసనం స్పందించింది. పిల్‌ను విచారణకు అనుమతించి, బుధవారం అత్యవసర విచారణ చేపడతామని స్ప ష్టం చేసింది. దీంతో ప్రభుత్వానికి షాక్ తగిలినట్లయింది. విచారణ అనంతరం ధర్మాసనం ఎలా స్పందిస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.

## హెచ్‌సీయూ విద్యార్థులపై లాఠీచార్జ్ దుర్మార్గం

### బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మీడియా ఇన్‌చార్జ్ ఎన్‌వీ సుభాష్

రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూ నివర్సిటీ సమీపంలోని 400 ఎకరాల విలువైన భూములను విక్రయించే దిశగా తీసుకున్న నిర్ణయాన్ని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మీడి యా ఇన్‌చార్జ్ ఎన్‌వీ సుభాష్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థుల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని తెలిపారు. భూములను అమ్మడం ద్వారా ప్రభుత్వానికి అస్తిత్వం ఎలా లభిస్తుందని ప్రశ్నించారు. హెచ్‌సీయూలో భూముల అమ్మకానికి వ్యతిరేకంగా, పర్యావరణ పరిరక్షణ దిశగా, ప్రజల ప్రయోజనాలను రక్షించే లక్ష్యంతో వి ద్యార్థులు నిరసన తెలిపారని, వారి పై విచక్షణారహితంగా పోలీసులు లాఠీచార్జ్ చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇప్పటి కైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలని లేదంటే ప్రజలు ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు.

## హెచ్‌సీయూ భూమిని కాపాడాలి!

(మొదటి పేజీ తరువాయి)

హెచ్‌సీయూ విద్యార్థి సంఘం ఆరోపించిందన్నారు. ఐఐఐటీ క్యాంపస్, గచ్చిబౌలి స్టేడి యం, హెచ్‌సీయూ బస్‌డిపో వంటి ప్రాజెక్టుల కోసం విశ్వ విద్యాలయ భూములు తీసుకున్నట్లుగా పేర్కొందని లక్ష్మ ణ్ వెల్లడించారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలనే నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే నిలిపి వేయాలని కోరారు.

**లోక్‌సభలో..:** హెచ్‌సీయూ భూములు వ్యవహారాన్ని లోక్‌సభలో జీరో అవర్‌లో బీజేపీ ఎంపీలు లేవనెత్తారు. యూనివర్సిటీకి కేటాయించిన భూములను మార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**కేంద్రమంత్రులను కలిసిన ఎంపీలు:** సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఐఐసీ ద్వారా పెద్దఎత్తున పొక్లెయినర్లను మో హరించి రెండు రోజులుగా చేపట్టిన ఆక్రమ ణ పనులను వెంటనే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్రమం త్రులు జీ కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వరరెడ్డి, ధర్మపురి అ ర్వింద్, గొడం నగేశ్.. కేంద్ర విద్యాశాఖ మం త్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. యూనివర్సిటీ భూముల ఆక్రమణను వెంటనే నిలిపివేసి, అక్కడి పర్యా వరణ పరిరక్షణపై అధ్యయనం చేయడానికి, ఇతర ప్రత్యామ్నా య మార్గాలను సమీక్షించేందుకు కమిటీని ఏర్పాటు చేయాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని టీ బీజేపీ ఎంపీలు కోరారు. హెచ్‌సీయూ ప్రస్తుతం స్వర్ణోత్సవ సంబరాలను జరుపుకుం టోందని.. ఇలాంటి సమయంలో భవిష్యత్ తరాల కోసం అవసరమైన పచ్చని వాతావరణం, అభివృద్ధి ప నులకు, పరిశోధనలకు, యూనివర్సిటీ విస్తరణకు భూములు అవసరమని కేంద్రమం త్రి ధర్మేంద్ర ప్రధాన్ రాష్ట్ర ఎంపీలతో అన్నారు. యూనివర్సిటీకి కేటాయించిన భూముల బదలాయింపునకు రాష్ట్రపతి చేత ఆరుగురు సభ్యులచే నియమించబడిన యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి అని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ తన ప్రకటనలో తెలియజేశారని ఆయన ఎంపీలకు తెలిపారు.

### తక్షణమే నివేదిక పంపండి: అటవీశాఖ మంత్రి భూపేంద్రయాదవ్

కంచె గచ్చిబౌలి భూములపై తక్షణమే నివేదికను పంపాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బండి సంజయ్, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కొండా విశ్వేశ్వరరెడ్డి, జి.నగేశ్, రఘునందన్‌రావు తదిత రులు కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన భూపేంద్ర యాదవ్ నివేదిక అందిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

హెచ్‌సీయూ భూముల వేలం ప్రక్రియను రద్దు చేయాలని వేసిన పిటిషన్‌కు మద్దతుగా 22,000 మందికి పైగా ప్రజలు సంతకాలు చేశారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ మొదలుకొని అనేకమంది పర్యావరణ, జంతుప్రేమికులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు, అధ్యాపకులు, సమీప నివాసితులు పదే పదే విజ్ఞప్తి చేసినా వినకుండా, రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. వందలాది యూనివర్సిటీ విద్యార్థుల మీద అమానుషంగా లాఠీచార్జ్ చేసి, అక్రమంగా అరెస్టులు చేసి కేసులు బనాయించడం ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు.

# నేడే బీసీల పోరుగర్జన

### 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు..

### న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పోరు

### బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాట్లు

### హాజరు కానున్న రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, అఖిలేశ్ యాదవ్, కనిమొళి, అసదుద్దీన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1:** విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను పార్లమెంట్ ఆమోదించి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు బీసీ సంఘాలు పోరుకు సిద్ధమయ్యాయి. న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'బీసీల పోరుగర్జన, మహాధర్నా' కార్యక్రమాన్ని బుధవారం చేపడుతున్నాయి. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, టీపీసీసీ చీఫ్ మహేషకుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, 29 రాష్ట్రాల ఓబీసీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు రాష్ట్ర మంత్రులు మంగళవారం రాత్రే ఢిల్లీ చేరుకున్నారు. మరోవైపు ఈ మహాధర్నాను జయప్రదం చేసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి 1500 మంది బీసీ నేతలతో సికింద్రాబాద్ నుంచి బయలుదేరిన ప్రత్యేక రైలు మంగళవారమే ఢిల్లీ చేరుకుంది. ఇక, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ ఢిల్లీలో పలువురు నేతలను కలిసి ధర్నాకు ఆహ్వానించారు. కాగా, బీసీ రిజర్వేషన్లపై బీజేపీ తీరు గల్లీలో ఒకలా, ఢిల్లీలో మరోలా ఉందని జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడిన జాజుల.. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ మద్దతు పలికిందని తెలిపారు. కానీ, బీసీల్లో ముస్లింలు ఉన్నందున బిల్లులను అడ్డుకోవాలని కేంద్ర మంత్రి అమిత్‌షా తమ పార్టీ నేతలను ఆదేశించారని వివరించారు. జంతర్ మంతర్ వేదికగా 12 బీసీ సంఘాలు 'బీసీల పోరుగర్జన మహాధర్నా' చేస్తున్నాయని తెలిపారు.

## రైతులకు కన్నీళ్లే మిగిలాయి!

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఈ సమావేశంలో కేటీఆర్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు మధుసుదనా చారి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావవు, తాటి కొండ రాజయ్య, సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

### 154 ఎకరాల్లో సభా ప్రాంగణం

తెలంగాణలోని అన్ని ప్రాంతాలను కలిపే జాతీయ రహదారి 563, 763కు జంక్షన్‌గా ఉండే ఎల్కతుర్తిని సభా కేంద్రంగా కేసీఆర్ ఎంచుకున్నారు. కేసీఆర్, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు అక్కడ 1,213 ఎకరాలను ఇప్పటికే చదును చేశారు. ఇందులో 154 ఎకరాల్లో రజతోత్సవ మహాసభ ప్రాంగణం ఉండనుంది. స భకు హాజరయ్యే వారికోసం పార్కింగ్ కోసం ఏకంగా 1,059 ఎకరాలు కేటాయించనున్నారు. 50 వేల వాహనాలను నిలిపేందుకు వీలుగా పార్కింగ్ ఏర్పాట్లు చేయనున్నారు.

### ఉద్యమకాలం నుంచి వరంగల్ సెంటిమెంట్

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, ప్రత్యేక రాష్ట్రంలో సెంటిమెంట్‌గా ఉంటున్న వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభను లక్షలాది మందితో ఏప్రిల్ 27న నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ ఎంచుకున్నారు. అందులో భాగంగా ఎల్కతుర్తిలో సభాస్థలాన్ని పలువురు నాయకులు పరిశీలిం చారు. ఈ సభా వేదిక మీద నుంచే కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను కేసీఆర్ ఎండగట్టనున్నారు.

## సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను ఆదేశించారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని వెల్లడించారు. ఇప్పటికే యా భై శాతానికిపైగా సన్నబియ్యం రేషన్ షాపులకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు.

## మహిళలపై దాడులు ఆందోళనకరం: ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, ఏప్రిల్ 1:** తెలంగాణలో మహిళలపై వరుస నేరాలు, దాడులు, అఘాయిత్యాలు జరగడం ఆందోళన కలిగిస్తున్నాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కవిత 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో దేవాలయం వద్ద, హైదరాబాద్‌లో జర్మన్ పర్యాటకురాలిపై జరిగిన అఘాయిత్యాలు ఆవేదన కలిగించాయన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. మహిళలపై వరుస నేరాలతో రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయన్నారు. రాష్ట్రంలో మహిళలపై 22 శాతం మేర నేరాలు పెరిగినట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నప్పటికీ సీఎం రేవంత్ ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

# ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి, దీవకొండ, బండి విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుతో భేటీ



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుతో భేటీ అయ్యారు.పార్లమెంట్ ప్రాంగణంలోని మంత్రి ఛాంబర్ లో మంగళవారం సాయంత్రం ఎంపీలు ఆయనతో సమావేశమై తెలంగాణలో విమానశ్రయాల ఏర్పాటుపై చర్చించారు. మామూనూర్ (వరంగల్) విమానాశ్రయం పనులు మొదలు పెట్టి త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా కోరారు.నిజాం కాలంలో నిర్మించిన మామూనూర్ నుంచి గతంలో విమాన సర్వీసులు నడిచాయని,ఇక్కడ నుండి తిరిగి విమానాలు ప్రారంభిస్తే వరంగల్, దాని పరిసర జిల్లాలకు చెందిన ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంత్రి రాంమోహన్ నాయుడుకు వివరించారు.అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపాన ప్రతిపాదిత విమానశ్రయం ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిందిగా వారు మంత్రిని కోరారు. సింగరేణి సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు నవభారత్, ఐటీసీ, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ సహా పలు పరిశ్రమలు నెలకొన్నాయని,దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చేపోయే భక్తులకు ఇక్కడ ఏర్పాటు చేసే విమానాశ్రయం సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి నాయుడుకు బీఆర్ఎస్ ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు వివరించారు.అదేవిధంగా ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా కేంద్రాల సమీపాన ప్రతిపాదిత విమానశ్రయాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందిగా ఎంపీలు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

## హెచ్.సి.యు సమస్య పై అఖిలపక్షాలతో, విద్యార్థి సంఘాలతో ప్రభుత్వం సమావేశం నిర్వహించాలి

### ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుదాకర్



సికింద్రాబాద్, ఏప్రిల్ 0 1 (వాయిస్ టుడే ప్రతినిధి): గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విద్యార్థులు పోరాటం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తన్నట్లుగా ఉందని, ప్రభుత్వం బేషజాలకు పోకుండా తక్షణమే హెచ్.సి.యు విద్యార్థి సంఘాల నాయకులతో పాటు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయమై చర్చించి ఒక నిర్ణయానికి రావాలని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుదాకర్ డిమాండ్ చేశారు. కాదని హెచ్.సియు భూములను ఆక్రమించి నిర్మాణం చేస్తామని మొండి పట్టు పడితే రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో డాక్టర్ దిడ్డి సుదాకర్ హెచ్చరించారు. సెంట్రల్ యునివర్సిటీ గచ్చిబౌలి లో 400 ఎకరాలు కబ్జా కు గురి అవుతుంటే రాష్ట్రం లో చెరువులు కాపాడుతానని ప్రతిజ్ఞ బూనిన హైడ్రా ఎక్కడ అని రంగనాద్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కోట్లాది రూపాయల విలువైన 400 ఎకరాలలో అడవి తో పాటు 3 చెరువులు పీకాక్ లేక్, బఫెల్లో లేక్, క్రేన్ లేక్ లు ఉన్నాయన్నారు. ఈ ఎకరాలు బఫర్ జోన్ లోకి వస్తాయని, అంగుళం స్తలం కూడా బఫర్ జోన్ లో వుంటే వదలం అని చెప్పే రంగనాద్ ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మడం అన్యాయం

### – సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్




కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 1(వాయిస్ టుడే): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని దాదాపు 400 ఎకరాల భూమిని చవక ధరకు ప్రవేటు వ్యక్తులకు అమ్మడం భారత కమ్యూనిస్ట్ పార్టీ పూర్తి వెతిరేకిస్తుంది అని ఈ విధానని ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకాని సీపీఐ పార్టీ పూర్తిగా వెతిరేకిస్తుంది. విద్యార్థులకు ఉపయోగపడే భూములను కాపాడవలసిన ప్రభుత్వం దానర్జీనే ద్యేయంగా ముందుకు వెళ్లాడా పై వారు మండిపడరు. ప్రకృతిని, మూగజీవులను కాపాడాలని వారు డిమైండు చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వెతిరేకంగా విధానని వెనకకు తీసుకోవాలని లేని పక్షం లో పేద ఎత్తున్న ఆందోళన నిర్వహిస్తాము అని హేచ్చరించారు.



## డిజిటలైజేషన్‌తో పింగళి చరిత్ర, జాతీయ గీతాలాపన మరుగున పడే ప్రమాదం

### పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి....

### పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్, స్మారక సంస్థ.....

సికింద్రాబాద్, ఏప్రిల్ 0 1 (వాయిస్ టుడే ప్రతినిధి): మారుతున్న సమాజంలో డిజిటలైజేషన్ వల్ల భావితరాలకు జాతీయ పతాక విశిష్టత, రూపశిల్పి పింగళి వెంకయ్య చరిత్ర మరుగున పడి తెలయకుండా పోయే ప్రమాదం ఉందని పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్, స్మారక సంస్థ ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం రోజు జాతీయ పతాక ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని విద్యానగర్లో పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్, స్మారక సంస్థ ఆధ్వర్యంలో 104వ జాతీయ పతాక ఆవిర్భావ దినోత్సవ మహాసభ ను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ఓయూ రిటైర్డ్ రిజిస్టర్ ప్రొఫెసర్ టి కృష్ణారావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ యాదవ్, స్మారక సంస్థ చైర్మన్ కోడూరు శ్యామలరావు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కే హెచ్ ఎస్ జగదాంబ లు హాజరై పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ పతాక జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఆన్లైన్ క్లాసులు, పాఠశాలలకు గ్రౌండ్స్ లేకపోవడం వల్ల పింగళి వెంకయ్య చరిత్ర, జాతీయ ఆలాపన లేకుండా పాఠశాలలను మొదలవుతున్నాయని, జాతీయ పతాకం, జాతీయ గీతాన్ని ముందుకు తీసుకెళ్లి భావితరాలకు అందించాలని సూచించారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న అవార్డు ఇవ్వాలని పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్, స్మారక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కే హెచ్ ఎస్ జగదాంబ డిమాండ్ చేశారు. జాతీయ పతాక ఆవిర్భావ దినోత్సవం రోజు మార్చ్ 31 న, అలాగే ఆగస్టు 2 న పింగళి వెంకయ్య జయంతి రోజున ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటించి, జెండా పండుగ ఆవిర్భావాన్ని జరపాలని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన విద్యార్థులకు వ్యాస రచన పోటీలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోయ్యూరు శేషసాయి, మిరియం బాబురావు,ఎం.సీతారత్నం, ప్రసూనాంబ, హెచ్ రుక్మిణి, ఆర్.భార్గవ్, ఆర్.దివ్య పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని గత టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోదు

## సంక్షేమ బోర్డులో ఉన్న కోట్లాది రూపాయలు దిగమింగినారు

### ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 1(వాయిస్ టుడే): జగదీర్ గుట్ట ఆసుబెస్ట్ ఆఫ్ కమాన్ వద్ద భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశం బాలాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని సంక్షేమ బోర్డులో ఉన్న కోట్లాది రూపాయలు దిగమింగినారని అన్నారు భారతదేశంలో అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఉండాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు యూపీఏ ప్రభుత్వ సోనియాగాంధీ నాయకత్వంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు కార్మికుల , కష్టజీవుల, శ్రమజీవుల ,మైనార్టీల దళితుల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ప్రజా పాలన వచ్చిందని ఈ ప్రజా పాలన అందరి సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాళ్లకు న్యాయం జరుగుతుందని అన్నారు 65 సంవత్సరాలు నిండిన ప్రతి భవాన నిర్మాణ కార్మికునికి కనీసం సంక్షేమ బోర్డు నుండి పదివేలు పింఛన్ ఇవ్వాలని కోరారు భవన నిర్మాణ కార్మికులు



ఎదుర్కొంటున్న సమస్యలు అనేక ఉన్నాయని వాటితోపాటు పింఛన్ విషయాన్ని ఐ ఎన్ టి సి తెలంగాణ రాష్ట్రం కమిటీ అధ్యక్షులు గుంజ శీను జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి కార్మిక నాయకుడు చింతల నాగరాజు జాతీయ కార్యదర్శి భూదాలఅమర్ బాబు నడిమింటి నాగరాజు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతి పత్రం ఇస్తామని అన్నారు హైదరాబాద్ జంట నగరాలలో భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి కనీసం వసతులు కల్పించాలని కోరుతామని అన్నారు ఈ కార్యక్రమంలో చిట్టి నాడు సిమెంటు హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ మాధవరెడ్డి కూకట్పల్లి డివిజన్ ఆర్ మదన్ ,సాయి కార్మికులు పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రక్షణ వివరాలు చిట్టి నాడుసిమెంటు బృందం వివరించారు ఈ కార్యక్రమంలో జాతీయ ఓబీసీ ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు రసీదు భవన నిర్మాణ కార్మిక సంఘం అడ్డా అధ్యక్షులు ఎండి యూసుఫ్ బాలాజీ ఆరోగ్య రెడ్డి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.





## హెచ్ సీయు భూములను పరిరక్షించాలి

### రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు

విలువైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.హైదరాబాద్ గచ్చిబౌలిలో నెలకొన్న సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని రాజ్యసభలో మంగళవారం సాయంత్రం మాట్లాడుతూ ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ భూముల్లో చెరువులతో పాటు అరుదైన వృక్ష సంపదతో పాటు పెద్ద సంఖ్యలో జింకలు,నెమళు ,,పక్షులు ఉన్నాయని,ఇది జీవవైవిధ్యానికి నెలవుగా ఉందని ఎంపీ వద్దిరాజు వివరించారు.అత్యంత విలువైన ఈ భూముల్ని వేలం వేయవద్దంటూ విద్యార్థులు,అన్ని వర్గాల ప్రజలు అభ్యర్థిస్తున్నారని, వీటిని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై, మనందరిపై ఉందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

## డాక్టర్ల నిర్లక్షణం... వాళ్ళు చెయ్యి పట్టుకున్నారంటే ఇక అంతే..



జూబ్లీహిల్స్ 01 ఏప్రిల్ (వాయిస్ టుడే ): బోరబండ సైడ్ 3 లో ఉన్న కామాక్షి క్లినిక్ లో ఫిర్యాదుదారుని ఎడమ మధ్య గోరులో చీము కారణంగా నొప్పిగా ఉంది. అతను సమీపంలోని కామాక్షి క్లినిక్‌కు వెళ్లి డాక్టర్ ప్రశాంత్ కుమార్‌ను కలిశాడు. అతనికి పరీక్షించి, రెండు రకాల టాబ్లెట్‌లను రాతపూర్వకంగా ఇచ్చి, వాటిని హాస్పిటల్ మెడికల్ షాపు నుండి తీసుకురామని చెప్పి, ఆ మందులు కొన్నానని, తిరిగి వచ్చానని, డాక్టర్ ఏడు ఇంజెక్షన్లలో నాలుగు ఇంజెక్షన్లు అతని ఎడమ చేతికి, ఒకటి అతని వీపుకు ఇచ్చాడని, అతను మూర్ఛపోయి పడిపోయి స్పృహ కోల్పోయాడు. మరుసటి రోజు అతను మళ్ళీ మూర్ఛపోయాడు. అతన్ని సన్ రిడ్జ్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అతన్ని మళ్ళీ ఆస్టర్ ప్రైమ్ డాక్టర్లకు తరలించారు. అక్కడ రెండు ఆసుపత్రుల్లోనూ వైద్యులు కామాక్షి క్లినిక్‌లో ఇచ్చిన ఇంజెక్షన్ వలనే అయిందని చెప్పారు. అందువల్ల డాక్టర్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. డాక్టర్ ప్రశాంత్ పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో U/s 125(a) BNS%.. సెక్షన్ కింద కేసు నమోదు జరిగింది.



## ఢిల్లీ తరలివెళ్లిన బీసీ నేతలు

హైదరాబాద్, ఏప్రిల్ 01బీ( వాయిస్ టూ డే): పార్లమెంట్ లో 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలని ఈ నెల 2వ తేదీన బుధవారం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న బీసీల మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, లాల్ కృష్ణ నేతృత్వంలో బీసీలు హైదరాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఢిల్లీలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ లతో బీసీ బిల్లు పై చర్చించారు.



## సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు పేదలకు వరం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం

### – ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. ఉప్పల్ డివిజన్ వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం రజిత పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఉప్పల్ శాంతి నగర్ లో ర్యాంకర్స్ స్కూల్ వద్ద గల రేషన్ షాప్ దెగ్గర బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,ఈగ శంకర్,లింగంపల్లి రామకృష్ణ ,దేవి రెడ్డి , ఈగ అంజన్న,ఈగ రాజేష్, పాశికంటి నాగరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఈగ శంకర్, గొరిగే మహేష్,ఖజా భాయ్,సునీత,అల్వాలా భాస్కర్,కోమటి రెడ్డి కృష్ణారెడ్డి, నాగారం వెంకటేష్, పూజారి హనుమంతు, మహంకాళి రాజు ,రామ్ రెడ్డి ,ప్రేమ్, సుఖ జీవన్, బొడిగ మల్లేష్, బకరం అరుణ్, బజార్ నవీన్ గౌడ్,ప్రశాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, హరిబాబు ,కావాలి రామ్ ,రంగుల శేఖర్ ,బచ్చ రాం, తైసీన్తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక న్యాయ సాధన ప్రచార శిబిరాలు

## పాలడుగు భాస్కర్... విజయవంతం చేయాలని సిఐటియు పిలుపు....




సికింద్రాబాద్, ఏప్రిల్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ మన దేశంలోనే ఉన్నదనీ, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని, మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషం, కులం, మతం, ప్రాంతం, లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజల్ని, కార్మికవర్గా న్ని ఐక్యం కానివ్వకుండా దారి కడ్డం గా, ముళ్ళ కంచె లా వున్నాయనీ, కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడు కుంటున్నాయనీ, సమాజంలో అన్నిరకాల దోపిడీ, అణచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సిఐటియు తన ఆవిర్భావం నుంచి పని చేస్తున్న దనీ, సామాజిక అణచివేత, వివక్ష, దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామిక వర్గ ఐక్యత కోసం సిఐటియు కృషి చేస్తున్నదని సిఐటియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ చెప్పారు. మంగళవారం రోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 6 నుండి 14 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన శిబిరాలను నిర్వహించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ క్యాంపెయిన్లో సిఐటియు అనుబంధ సంఘాలన్నీ భాగస్వాములు కావాలని, రాష్ట్ర కార్మికవర్గం లో సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ను విజయవంతం చేయాలని సిఐటియు పిలుపునిచ్చింది. సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ సందర్భంగా మండల కేంద్రాల్లో “సమకాలీన పరిస్థితుల్లో భారత రాజ్యాంగం అంబేద్కర్ కార్మికవర్గ కర్తవ్యం” అనే అంశంపై సదస్సులు, సెమినార్లు నిర్వహించాలి. 2025 ఏప్రిల్ 12న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే “రాష్ట్ర సెమినార్” ను జయప్రదం చేయాలనీ, సామాజిక న్యాయ సాధన యాత్ర పేరుతో ఏప్రిల్ 13న జిల్లాలో 15 కిలో మీటర్ల బైక్ ర్యాలీలు నిర్వహించాలనీ, ఏప్రిల్ 8, 9, 10 తేదీల్లో సిఐటియు అనుబంధ యూనియన్లన్నీ కార్మికుల నుండి భారీగా సామాజిక సంఘీభావ నిధిని వసూలు చేయాలన్నారు. ఏప్రిల్ 14న సిఐటియు అన్ని అనుబంధ యూనియన్లు డా? బి.ఆర్. అంబేద్కర్ జయంతిని జరపాలని సిఐటియు కోరుతున్నదన్నారు. రాష్ట్రంలో నేటికీ అక్కడక్కడ పరిశ్రమల్లో, విద్యాలయాల్లో, పని ప్రదేశాల్లో చాప కింద నీరులా కులవివక్ష కొనసాగుతున్నదనీ. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ ఉద్యోగులూ వివక్ష, దాడులకు గురవుతూనే ఉన్నారన్నారు. సమాజంలో ఉన్న వివక్ష, సహచర ఉద్యోగులు, కార్మికులు పాటిస్తున్న వివక్ష ఈ రెండింటినీ వారు అనుభవించాల్సి వస్తున్నదనీ, ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న లోపం వల్ల పదోన్నతులు దక్కడం లేదన్నారు. దళిత ఉద్యోగుల ఎడల రిజర్వేషన్ కేటగిరీ అంటూ చిన్న చూపు చూస్తున్నారనీ, డ్యూటీ చేస్తున్న పని ప్రదేశాలు మధ్యాహ్నం లంచ్ చేసే దగ్గరా వివక్ష కొనసాగుతుందనీ తెలిపారు. ప్రత్యేకంగా కార్మికుడి సామర్థ్యం, హెరీదా నుండి కాకుండా వారి కులం ఆధారంగా గౌరవిస్తున్న అమానుష స్థితి ఉందన్నారు. 77 సం.ల స్వాతంత్ర్యానంతరం కూడా పట్టణ ప్రాంతాల్లో దళిత ఉద్యోగ, కార్మికులకు ఇండ్లు అద్దెకు ఇవ్వకపోవడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని ప్రాంతాలు, హెరీటల్లో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే అగ్రవర్ణ విద్యార్థులు తినకపోవడం లాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. కుల వివక్ష, అంటరానితనం, కుల దురహంకార హత్యలు, సాంఘిక బహిష్కరణలు నిత్యకృత్యం జరుగుతున్నాయన్నారు.

29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను అమల్లోకి తెచ్చి కార్మిక హక్కులను హరించనున్నది. యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, సంఘటిత శక్తి, బేరసారాల హక్కులపై దాడి చేస్తూ కార్పొరేట్ల లాభాలకు కార్మికవర్గాన్ని బలి చేస్తున్నది. ఒకవైపు నయా ఉదారవాద ఆర్థిక విధానాలు, మరోవైపు మనువాద మతోన్మాద విధానాలను ఏకకాలంలో అమలు చేస్తూ సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం, మూసివేయడం, వాటి ఆస్తులను నేషనల్ మానెటేజేషన్ పైప్లాన్ ద్వారా తెగనమ్మడం, ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం వంటి నిర్ణయాల వల్ల దళిత, గిరిజన, బలహీన, పీడిత వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను నీరుగారుస్తున్నది. పేదలకు రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులను కాలరాస్తున్నదనీ, నయా ఉదారవాద విధానాలకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా నికరంగా పోరాడకుండా సామాజిక న్యాయం సాధించలేమనీ, ఈ లక్ష్యంతోనే రాష్ట్రంలో జరుగుతున్న సామాజికోద్యమాలకు కార్మికవర్గం బాసటగా నిలవాలని సిఐటియు కోరుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీ. రమ, వి.ఎస్. రావు, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, పి. సుధాకర్, ఎ. సునీత తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో లబ్ధిదారులకు సన్న బియ్యం సంబరాలు

కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 1(వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న చౌక దారుల దుకాణంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రమంతా శ్రీకారం చుడుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు నియోజకవర్గం లోని 127 డివిజన్ అధ్యక్షులు బి. శివ కుమార్ ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్ లోని ఇంద్ర గాంధీ నగర్ , ఆదర్శ నగర్, సుమిత్ర నగర్, మారుతీ నగర్, వెంకట్ రామ్ రెడ్డి నగర్ చౌక దారుల దుకాణలలో పేద ప్రజల కోసం సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కె.జయరాం, మాజీ వార్డ్ మెంబెర్ పెండ్లి భాస్కర్ రెడ్డి, తైలం శ్రీనివాస్, యూసుఫ్, శ్యామ్ బాబు, హన్మి రెడ్డి, అల్తాఫ్, నయీమ్ , వెంకటేష్, అనంతరెడ్డి, భాస్కర్ సాగర్, సంతోష్, రాము, మమత, చిన్నమ్మ, లక్ష్మీ రెడ్డి, లక్ష్మి, మంజుల, గీత, ప్రియాంక పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన కందాడి సుదర్శన్ రెడ్డి

కూకట్‌పల్లి, మార్చ్ 1(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సన్నబియ్యం కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్ రెడ్డి లేబర్ సెల్ నాయకులు తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు సన్నబియ్యం ఇస్తున్నందుకు ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్న ముఖ్యమంత్రికి కందాడి సుదర్శన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, కత్బులపూర్ నియోజకవర్గం లేబర్ సెల్ అధ్యక్షులు కావలి గోపాల్ మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని జంతర్ మంతర్ ఆమరణ నిరాహారదీక్షలు

### మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్

కూకట్ పల్లి, ఏప్రిల్ 1(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా గత నాలుగు రోజులుగా డిల్లీ లో ఉన్న పలు పార్టీల నేతలు ఓబీసీ సంఘాల నాయకులను కూడా కలిసి డిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్వత సతీష్ కుమార్ పటేల్ ఇద్దరినీ అరెస్ట్ చేసి డిల్లీ కి 50 కిలోమిటర్లదూరంలోవున్నా కరెలా పోలీసుస్టేషన్ లో వుంచిన డిల్లీ పోలీసులు..ఈ కార్యక్రమంలో ఓబిసి ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, బిసి ఆజాది ఫెడరేషన్ ఫౌండర్ జక్కని సంజయ్, అంబేద్కర్ ఆజాది సంఘం అధ్యక్షులు కొంగర నరహరి , రజక పోరాట సమితి అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే,బండారు గంగాధర్ ,విశ్వపతి ,ఓ బి సి కిరణ్ ,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు కూకట్ పల్లి అరెస్టులను హిందూ బిసి మహాసభ తీవ్రంగా ఖండిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ,దేశ బీసీ లందరూ మరియు అన్ని బీసీ సంఘాలు కూడా ఈ అరెస్టులను ఖండిస్తూ తమ తమ ప్రాంతాలలో వారికి మద్దతుగా రిలే నిరాహార దీక్షలు అదేవిధంగా నిరసనలు తెలిపారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడానికి బిఆర్ఎస్, బీజేపీ కుట్రలు పన్నుతున్నాయి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, ఏప్రిల్ 1(వాయిస్ టుడే): నగరంలోని గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ప్రస్తుతం వివాదాలు నెలకున్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్ సియూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీని పై అప్పటి రిజిస్టర్ సంతకం చేసారని తెలిపారు. కంచ గచ్చిబౌలిలో వేలానికి ప్రతిపాదించిన 400 ఎకరాల్లో ఒక్క అంగుళం భూమి కూడా హైద్రాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం (హెచ్ సియూ) భూమి లేదని, ఆ భూమిపై యాజమాన్య హక్కు తనదేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, సుప్రీంలో కేసు గెలిచి రేవంత్ సర్కారు ఇది తెలంగాణ సంపద అని ఆర్డర్ తేగానే ఆర్తనాదాలు, ఆహాకారాలు మొదలయ్యాయి. కొంత మంది రాజకీయ నాయకులు వారి స్వప్రయోజనాల కోసం, స్థిరాస్తి వ్యాపారాల ప్రయోజనాల కోసం విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజా అవసరాల కోసం కేటాయిస్తామంటే ఓర్చుకోలేకపోతున్నారు. కేటీర్ కి అస్సలు భూముల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ధరణి పేరుతో దొంగ పత్రాలు సృష్టించి, లక్షల ఎకరాల భూములు ఆక్రమించుకొని అమ్ముకున్నారు. 19ఏళ్లుగా భూములు వివాదంలో ఉన్నందున చెట్లు పెరిగాయి, అటవీ భూములంటూ తప్పుదారి పట్టిస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. విద్యార్థులను రెచ్చగొడుతున్నారు, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కూడా గమనించాలని మీరు యూనివర్సిటీలో చదువుకోవాలి మనకు కష్టం వచ్చినపుడు, మనకు సౌకర్యాలు లేనప్పుడు ప్రభుత్వాన్ని నిలదీయాలని మేమంతా కూడా విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి వచ్చాము అని అన్నారు. రేవంత్ రెడ్డిక నాయకత్వంలో 10 సంవత్సరాల ఆర్థిక విధ్వంశాన్ని చక్కదిద్దుతూ విజ్ఞతతో ముందడుగు వేస్తుంది అన్నారు.

## హైదరాబాద్ మెట్రో అర్ధరాత్రి 12 వరకు.. అమీర్‌పేట నుంచి అన్ని వైపులకు

హైదరాబాద్: మెట్రోరైలు ప్రయాణికుల సంఖ్య కొన్ని నెలలుగా స్థిరంగా కొనసాగుతోంది. నిత్యం ప్రయాణించే వారి సంఖ్య సగటున 5 లక్షలకు అటుఇటుగానే ఉంటోంది. ఈ సంఖ్య 7 లక్షలకు చేరాలనేది ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో లక్ష్యం. తద్వారా ఆదాయం పెరిగి నష్టాలను తగ్గించుకోవాలని సంస్థ భావిస్తోంది. అందుకు వేళల పొడిగింపు ద్వారా సంఖ్యను, ఆదాయాన్ని పెంచుకోవచ్చని చూస్తోంది. మెట్రోవేళలు పొడిగించాలని ప్రయాణికుల నుంచి ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. 24 గంటలపాటు మేల్కొని ఉండే నగరంలో కనీసం అర్ధరాత్రి 12 గంటల వరకైనా మెట్రోరైలు సేవలు అందుబాటులో ఉండాలని ప్రయాణికులు కోరుతున్నారు. దీనిపై సంస్థ రెండేళ్లుగా తర్జనభర్జన పడుతోంది. రైళ్ల రాకపోకలకు, ట్రాక్ నిర్వహణకు సమయం చాలదని ఇంతకాలం వెనకడుగు వేసినా.. తాజాగా ఏప్రిల్ 1 నుంచి వేళలను పెంచింది. నగరం నడిబొడ్డున ఉన్న అమీర్‌పేట స్టేషన్‌కు అర్ధరాత్రి 12 గంటలకు వెళ్లినా నాలుగువైపులకూ మెట్రో లభిస్తుంది. ఆలస్యంగా విధులు ముగించుకుని ఇంటికి చేరేవారికి, దూరప్రాంతాలు వెళ్లేవారికి, రాత్రి షిఫ్టులకు విధులకు హాజరయ్యేవారికి ఉపయోగకరంగా ఉండనుంది. దీంతో ఛార్జీలను కూడా పెరిగిన టోకు ధరల సూచిల మేరకు సవరించేలా సంస్థ కసరత్తు చేస్తోంది. వీరు ఇచ్చే ఛార్జీల పెంపు ధరలను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు కేంద్రం కమిటీ వేయాల్సి ఉంటుంది.

# అర్హులైన ప్రతి ఒక్క రేషన్ కార్డు దారుల పేద కుటుంబాలు చక్కగా వండిన బియ్యాన్ని తినగలగాలి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

### బండి రమేష్ కూకట్ పల్లి ఇంచార్జి



కూకట్ పల్లి, మార్చ్ 1(వాయిస్ టుడే): తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున సన్న బియ్యం సరఫర కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదేశాల మేరకు మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో మూసాపేట్ డివిజన్ రేషన్ షాప్ నెంబర్ 3384030 టి. కృష్ణారావు రేషన్ షాప్ లో నియోజకవర్గం మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ నాయకులు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ తన పదవీ కాలంలో పేదలకు నాణ్యమైన బియ్యం అందకుండా చేశారని. బి ఆర్ ఎస్ పాలనలో పిడిఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేయడం ద్వారా రైస్ మిల్లర్లు ధనవంతులయ్యారని దానిని కిలోకు రూ.10కి సేకరించి, నాణ్యమైన బియ్యంగా తిరిగి మిల్లింగ్ చేసి, బిఆర్ఎస్ హయాంలో కిలోకు రూ.30కి విక్రయించారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ ఆహార భద్రత సంస్థ తరపున రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ఇప్పుడు ప్రతి ఒక్క రేషన్ కార్డుదారుల కుటుంబాలు చక్కగా వండిన బియ్యాన్ని తినగలగాలని ఉద్దేశంతో సన్న బియ్యం పథకం ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడ%శీ% రాష్ట్రంలో మైలురాయని కాంగ్రెస్ ప్రభుత్వం 1982 లో కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రభుత్వంలో రేషన్ కార్డు దారులకు కిలో బియ్యం రూ.1.90 అందజేశారు అన్నారు. 1983లో ఎన్.టి. రామారావు, 2004 లో వైస్ రాజశేఖర్ రెడ్డి గారు ప్రారంభించిన కిలోకు రూ.2 బియ్యం పథకం, తరువాత 2014 వరకు రూ.1 బియ్యం పథకం, రాష్ట్రంలో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కొనసాగించిందన్నారు. తర్వాత ఏ ప్రభుత్వం చేపట్టని పన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టి అర్హులైన పేదలందరికి సన్న బియ్యం పథకం తో ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా పంపిణి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, ఎల్లేష్ యాదవ్, తూము కొండల్, కాస నర్సింహా యాదవ్, బి. ప్రభాకర్, మల్లేష్ యాదవ్, జోజమ్మ, నర్సింహా చారి, ఎండీ నయీమ్, మైసయ్య యాదవ్, శేషుపాల్ సింగ్, బాణాల వెంకటేష్, కర్రేమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుంది

### సన్న వడ్లకు బోనస్ తో గణనీయంగా పెరిగిన సన్నాల సాగు

### త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ - వొడితల ప్రణవ్

హుజురాబాద్ ఏప్రిల్ 1 (వాయిస్ టుడే): దేశంలో ఏ ప్రభుత్వం చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ గొప్ప కార్యక్రమమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం హుజురాబాద్ మండల పరిధిలోని కందుగుల గ్రామంలో రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం మీడియతో వారు మాట్లాడుతూ%ౌ% పేదల అభ్యున్నతి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని,గతంలో వరి వేస్తే ఉరి అని చెప్పిన నాయకులు ఆశ్చర్యపడేలా ఇతర దేశాలకు సైతం సన్న బియ్యాన్ని ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఏదిగిందని అన్నారు.సన్న బియ్యం పంపిణీ ద్వారా రాష్ట్ర ఖజానా మీద 2,300 కోట్ల అదనపు భారం పడుతున్న పేదల అభ్యున్నతి కోసం ఆలోచించామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో పేదవాడి ఆకలి తీర్చడానికి కృషి చేస్తుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 17,200 రేషన్ షాపుల్లో ఇలాంటి కార్యక్రమాన్ని చేస్తున్నామని,రానున్న రోజుల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.ఒక్కొక్కటిగా ఎన్నికల్లో ఇచ్చిన పనులన్నీ పూర్తి చేస్తామని,ప్రతిపక్ష నాయకులు చెప్పిన మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సెంట్రల్ యూనివర్సిటీ భూములవేలాన్ని ఆపాలి

### యూనివర్సిటీ విద్యార్థులు నాయకులపై పెట్టిన కేసులను కొట్టివేయాలి

### తొర్రూర్ లో సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు



తొర్రూరు, ఏప్రిల్ 1 వాయిస్ టుడే : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను వెంటనే నిలిపివేసి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రోజు తొర్రూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ నాయకులను మరియు ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.ఈ అక్రమ అరెస్టులను ఖండించాలని వారు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని, సోమవారం జరిగినటువంటి యూనివర్సిటీ విద్యార్థుల పోరాటంపై పోలీసుల పైశాచికత్వాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలనలో కూడా యూనివర్సిటీ భూములు అమ్ముకునే పరిస్థితి తప్పడం లేదని వారు ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. హెచ్ యుసి యూనివర్సిటీ భూమిని వేలం పాట ద్వారా అమ్మకానికి పెట్టడం చాలా దురదృష్టకరమని, సోమవారం విద్యార్థులను విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేయడం, సోమ అర్ధరాత్రి నుంచి సిపిఎం పార్టీ నాయకులు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులను ముందస్తు గా అక్రమ అరెస్ట్ చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని వారు అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూముల వేలం ఆపి విద్యార్థి సంఘం నాయకుల పై పెట్టిన కేసులను ఎత్తివేసి, అరెస్టు చేసిన వారందరిని బేసరత్తుగా వెంటనే విడుదల చేయాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి కూడా వెనకాడమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అమీర్ ఎస్ఎఫ్ఐ తోరూర్ మండల అధ్యక్షులు కళ్యాణి ఆకాష్, మండల ఉపాధ్యక్షులు మహేష్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం

### - డాక్టర్ సంకెపల్లి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పెద్దవంగర



పెద్దవంగర ఏప్రిల్ 01 (వాయిస్ టుడే): సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకం. చరిత్రలో నిలిచిపోయే విధంగా రూపకల్పన చేశారు. పథకం పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టడం హర్షణీయం. గత పాలకులు పది ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డుల జాబితాలో పేర్లు చేర్పించారు. రూ.3 కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం పథకం వర్తిస్తుంది. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పీజీ కనెక్షన్ లను అందజేయడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క గొప్పతనం.

## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో రైతులకు పవర్ స్ప్రేయర్లు అందజేత



హన్మకొండ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 01: భారత్ వికాస్ పరిషత్ ( బివిపి ) ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం గునిపర్తి గ్రామంలో పేద రైతులకు ఆసరాగా ఉండేందుకు పవర్ స్ప్రేయర్ లను పంపిణీ చేశారు. మంగళవార నాడు స్థానిక పెరిక సంఘం భవనములో నిర్వహించిన కార్యక్రమంలో బీవీపీ ఉపాధ్యక్షుడు చంచల్ అగర్వాల్ మాట్లాడుతూ, భారత్ వికాస్ పరిషత్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమలలో రైతులకు పవర్ స్ప్రేయర్లను పంపిణీ చేయడం ముఖ్యమైనదని, దీనిలో భాగంగానే అదామా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో బీవీపీ రాష్ట్ర శాఖ అందజేసిన 10 పవర్ స్ప్రేయర్ల లలో ఏడింటిని గీసుకొండ మండలంలోని రైతులకు, రెండు పవర్ స్ప్రేయర్లను లను దామెర మండల%శీ% లోని రైతుల కు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీవీపీ కార్యదర్శి కే సత్యనారాయణ మాట్లాడుతూ, గునిపర్తి గ్రామంలోని పేద రైతులు పదిమందిని కలిపి గ్రూపుగా ఏర్పరిచి, పవర్ స్ప్రేయర్ లను పంపిణీ చేస్తున్నట్లు తెలుపుతూ , రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీవీపీ బాధ్యులు దామోదర్ భక్తాంజనేయ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



## కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి..

### పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్

వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 01: కష్టంతో కాదు... ఇష్టం తో చదివితే విజయం సాధ్యం అని రాష్ట్ర పోపా అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ అన్నారు. గ్రూప్ 1 ఫలితాలలో వరంగల్ జిల్లా ఏకశీలనగర్ కు చెందిన కుడికాల వెంకటేశ్వర్లు ఛాయదేవి దంపతుల చిన్న కుమార్తె కుడికాల భవ్య గ్రూప్ -1పరీక్ష లో రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు, మల్టీ జోన్ పరిధిలో 3,వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పోపా పద్మశాలి ఆఫిషల్స్ అండ్ ప్రోఫషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెకు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర పోపా అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, రాష్ట్ర సీనియర్ నాయకులు ధర్మపురి రాజగోవింద్, మాటేటి అశోక్, జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్, కార్యదర్శి పాము శ్రీనివాస్, వడ్నాల నరేందర్, వైద్యం రాజగోపాల్, మేరుగు సుభాష్, మాటేటి సంతోష్, బైరి శ్యామ్, బాసని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే నాయిని

### కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుంది

కాజీపేట, వాయిస్ టుడే: ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ శాసనన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని 5, 57 మరియు 62 వ డివిజన్ లలో స్థానిక కార్పొరేటర్ లతో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సన్న బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలందరూ తినే విధంగా ఉగాది పండగ రోజు సన్న బియ్యం కార్యక్రమం అందుబాటులోకి తెచ్చారన్నారు. ఉచిత సన్న బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం కిలోకు 40 రూపాయల వరకు ఖర్చు చేసిందని తెలీపారు.



ధనవంతులు తినే సన్న బియ్యం ఇక పై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలో ప్రారంభించడం జరిగిందన్నారు. దేశంలోనే తొలిసారిగా రేషన్ కార్డ్ దారులకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలియజేశారు. నియోజకవర్గంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, పోతుల శ్రీమాన్ డివిజన్ అల్ద్యక్షుడు పాలడుగుల ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, సుంచు అశోక్, మహమ్మద్ అంకుష్, బంక సంపత్ యాదవ్, బైరబోయిన రమేష్, క్రాంతి భరత్, జక్కుల నవీన్, జయ రావు, బుర్ర బాబు రావు, అనిత, కాజీపేట తహసీల్దారు బావుసింగ్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.



## అర్హులైన పేదలందరికీ సన్న బియ్యం: దేశిని కోటి

జమ్మికుంట ఏప్రిల్ 1 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో మంగళవారం రోజున అర్హులైన పేదలకు రేషన్ చౌక దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశిని కోటి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్ సప్లై మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డి, ఆదేశాల మేరకు ఉగాది రోజున తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజలకు సన్నబియ్యాన్ని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండుగ రోజున ప్రారంభం చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మాట తప్పేది లేదని ఈ సందర్భంగా దేశిని కోటి విలేకరుల సమావేశంలో తెలిపారు.



## ఫలించిన ఎమ్మెల్యే పోరాటం....

## హుజురాబాద్ నియోజకవర్గానికి నీళ్లు విడుదల

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన రైతులు

హుజురాబాద్ ఏప్రిల్ 1 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గం లోని చివరి ఆయకట్ట ఉన్న గ్రామాలకు సాగు కోసం నీళ్లు అందించాలని దండం పెట్టి అడుగుతున్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మొన్న అసెంబ్లీలో చేసిన పోరాటానికి ప్రతిఫలంగా కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి నియోజకవర్గానికి ఆదివారం నీళ్లు విడుదల చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి, అంబాల, శనిగరం, గూనిపర్తి, మాదన్నపేట్, లక్ష్మీపూర్, గోపాల్పూర్, బద్వాన్పల్లికి నీళ్లు రాక వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయని అన్నారు. చివరి ఆయకట్ట గ్రామాలకు వెంటనే నీళ్లు అందించాలని అసెంబ్లీలో మాట్లాడడంతో ఈరోజు నీళ్లు విడుదల చేశారని అన్నారు. ఇంకా జమ్మికుంట మండలంలోని కొన్ని గ్రామాలకు కూడా నీళ్లు విడుదల చేయాల్సి ఉందని వెంటనే ఆ ప్రాంతాలకు కూడా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలను అసెంబ్లీలో ఇప్పటికే మాట్లాడడం జరిగిందని, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని నియోజకవర్గం లోని సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. హుజరాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం వెయ్యి కోట్లు కేటాయించమని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశానని, ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయిస్తే హుజురాబాద్ ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులను ఏ విధంగానైతే కాపాడుకున్నారో అదేవిధంగా ఈ ప్రభుత్వం కూడా రైతులను కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పోరాట ఫలితంగా కమలాపూర్ కు నీళ్లు రావడంతో కమలాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఫోన్ ద్వారా ప్రత్యేకంగా అభినందించారు. తనను గెలిపించిన నియోజకవర్గంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పోరాడుతానని హామీ ఇచ్చారు.



## ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చాలా సంతోషకరం

### - ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

వీణవంక ఏప్రిల్ 1 (వాయిస్ టుడే ): ఏప్రిల్ 1వ తేదీన చల్లూరు గ్రామంలో రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలో మొట్టమొదటి సారిగా తెలంగాణలో ప్రతి నిరుపేద సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రతి కుటుంబంలో పండుగ వాతావరణం నెలకొల్పాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చాలా సంతోషకరమైన విషయం అని వర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలుక పెల్లి లక్ష్మణ్ ఏలే మధుసూదన్ బోదాసు కొమురయ్య ఎండి సోహెల్ గంజి కుమారస్వామి ఎండి ఎజాస్ నారాయణ దాస్ కార్తీక్ నల్లవెల్లి సమ్మయ్య ఎలివేణి సమ్మయ్య బోదాసు సదయ్య కొంచెం కుమార్ బొంగోని పెద్దరాజయ్య గౌడ్ తాండ్ర లక్ష్మణ్ గడ్డం కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ బీసీ పోరుగర్జన కు బయలుదేరిన నర్సంపేట నియోజకవర్గ బీసీ సంఘం శ్రేణులు

వరంగల్ / నర్సంపేట వాయిస్ టుడే : బీసీలకు 42% బిల్లు ను పార్లమెంటులో పెట్టి చట్టాన్ని చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు ఈ నెల 2వ తేదీన హాలో బీసీ చలో ఢిల్లీ ధర్నా కార్యక్రమం ఢిల్లీ కేంద్రంగా జంతర్ మంతర్ వద్ద బిసి పోరుగర్జన తో కేంద్రంపై ఒత్తిడి తేవడానికి నర్సంపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున బిసి సంక్షేమ సంఘం నాయకులతో పాటు బీసీ శ్రేణులు మంగళవారం కాజీపేట రైల్వే స్టేషన్ నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగిందని నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల నాయకులు చెన్నూరి రవి ముదిరాజ్, చెన్నారావుపేట మండల నాయకులు మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్, మారపాక రమేష్, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి, కోడూరి శ్రీదేవి, దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్, బీసీ సంఘం నాయకులు, కారుపోతుల వీర భద్రయ్య, పాల్గొన్నారు.




## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు

### వరంగల్ జిల్లా పరిధిలోని వివిధ నియోజక వర్గాల్లో ప్రారంభం

వరంగల్ ( వాయిస్ టుడే) ఏప్రిల్ 01: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉగాది రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నల్గొండ జిల్లా హుజూర్ నగర్ లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన నేపధ్యం లో వరంగల్ జిల్లా పరిధి లోని వివిధ నియోజక వర్గాల్లో స్థానిక శాసనసభ్యులు ఆయా ప్రాంతాల్లో ప్రారంభించారు. నర్సం పేట నియోజక వర్గం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఉగాది రోజున నర్సంపేట మండలం లోని గురిజాల గ్రామం లో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద స్థానిక శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. మంగళవారం పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం కేంద్రంలోని చౌక ధరల దుకాణం నెం.17 తో పాటు,గీసుగొండ

మండలం కేంద్రంలోని చౌక ధరల దుకాణం నెం.24 లో స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని ఇల్లంద గ్రామం లోని చౌక ధరల దుకాణం నెం.20 యందు స్థానిక శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలం కేంద్రరంలో స్థానిక శాసనసభ్యురాలు మామిండ్ల యశస్వినిరెడ్డి సన్న బియ్యం పథకాన్ని చౌక ధరల దుకాణంలో ప్రారంభించారు.

జిల్లాలో ని 13 మండలాల్లో 509 రేషన్ దుకాణాల ద్వారా 7 లక్షల 94 వేల 87 లబ్ధిదారులకు 5014.541 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ సంధ్యారాణి కలెక్టర్ తెలిపారు. వచ్చే మూడు రోజుల్లో ఆయా నియోజకవర్గాల్లోని అన్ని చౌక ధరల దుకాణాల్లో సంబంధిత శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభిస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్ డి ఓలు, సివిల్ సప్లై అధికారులు తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెం ఈద్గా కమిటీ చర్య అమానుషం

### ఇస్లాంలో ఇలాంటి సంఘటనలకు తావు లేదు

ఖమ్మం ఏప్రిల్ 1 ( వాయిస్ టుడే ): మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పై కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు చేసిన వివక్షాత్మక వ్యాఖ్యలు నిజమైన సెక్యులర్ విలువలకు వ్యతిరేకంగా ఉన్నాయి.. ఇలాంటి వ్యాఖ్యలు దేశంలోని మత సామరస్యాన్ని దెబ్బతీయడం మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను కూడా అవహేళన చేసేలా ఉన్నాయి. ఈద్ వంటి పర్వదినాలు మతపరమైన గోడలను అధిగమించి, ప్రేమ, సామరస్యాన్ని పెంపొందించే సందర్భాలు. మతపరమైన వేడుకల్లో ప్రతి మతానికి చెందిన వ్యక్తులు పాల్గొనడం సహజమే. మాజీ మంత్రి పువ్వాడ కూడా అదే భావనతో ఈద్‌గాలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే చర్య.

సెక్యులర్ పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేత చేసిన వ్యాఖ్యలు మాజీ మంత్రిని అవమానించిన తీరు సమాజం లో ఆలోచించుకునే లా ఉన్నాయి. ప్రతి భారత పౌరుడికీ మతపరమైన వేడుకల్లో పాల్గొనే హక్కు ఉంది. ఎవరు ఎక్కడ ఉన్నా, మతపరమైన వేడుకల్లో భాగస్వామ్యం కావడం వారి వ్యక్తిగత హక్కు. ఇస్లాం మతం కూడా ఇదే చెపుతుంది ఎవరు ప్రార్థన స్థలాల్లోకి వచ్చినా వారిని గౌరవించాలి,ఆహ్వానించలనే చెపుతుంది.పువ్వాడ అజయ్ ఈద్‌గాలో పాల్గొనడం, ముస్లిం సోదరులతో ఐక్యతను చాటడం ప్రజాస్వామ్య ప్రేరణకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్రం అన్ని మతాలకు సమాన గౌరవం చూపే ప్రాంతం. , దీపావళి, క్రిస్మస్ వంటి పండుగలు ఏ మతానికి చెందినవైనా, సమాజంలోని ప్రతి వర్గం వాటిని జరుపుకుంటుంది. ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియచేసుకుంటారు. కెపిఎస్జె సోషల్ మీడియా ఇలాంటి విద్వేషపూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తుంది. మతపరమైన విభజనల ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తున్న నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. తెలంగాణ ప్రజలు మాత్రం ఐక్యత, సామరస్యాన్ని కోరుకుంటారు. కెపిఎస్జె సోషల్ మీడియా తరుపున మేము స్పష్టంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి చెప్పదలచుకుంటున్నాం మతం, కులం అనే గోడలను దాటి ప్రతి పండుగను సంబరంగా జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ పై చేసిన అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ, జరిగిన సంఘటన కు బాధ్యత గా బహిరంగ చెప్పాలని డిమాండ్ చేస్తూ మత సామరస్యానికి అనుగుణంగా ఉండేలా రాజకీయ నాయకులు మెలగాలని హితవు పలుకుత, మాజీ మంత్రి ని అవమాన పరిచిన కాంగ్రెస్ నాయకుడి పై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తుందని సయ్యద్ మునీర్ ఆలం ప్రకటన చేశారు.



## సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

ముదిగొండ మండలం ఏప్రిల్ 1 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్, గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్, గ్రామ మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలందరూ తినే విధంగా సన్నబియ్యం కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందని ఉచిత సన్న బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసిందని, ధనవంతులు తినే సన్నబియ్యం ఇకపై పేదలు కూడా తినే రోజులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ గడ్డం మల్లికార్జున్ గౌడ్, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు పోతురాజు పురుషోత్తం యాదవ్, మాజీ వార్డ్ మెంబర్స్ మారుతి వీరయ్య, సయ్యద్ రఫీ, సయ్యద్ నాగుల్ మీరా, అల్లాడి ప్రసాద్ పాల్గొన్నారు

# సన్న బియ్యంతో పేద ప్రజల జీవితాల్లో సంతోషాలు

**– మూడున్నర కోట్ల మందికి అన్నం పెట్టే ఈ పథకం చారిత్రాత్మకం**

**యావత్ భారతదేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శం**



మధిర ఆర్సి. ఏప్రిల్ 1 ( వాయిస్ టుడే): ఒకప్పుడు వరి బియ్యం దొరికితేనే పండగ. కానీ ఇప్పుడు సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజల జీవితాల్లో ప్రతిరోజు పండుగను తీసుకొచ్చింది తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ అని కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ అభిప్రాయపడ్డారు. స్థానిక మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ చౌక ధరల దుకాణాలను బీపీ నాయక్ సందర్శించారు. పటిష్టమైన సన్న బియ్యం పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండగ పూట పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్ప నిర్ణయంతో ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు, మిగతా మంత్రుల చేతుల మీదగా రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ ప్రజా ప్రభుత్వం పేదల పక్షపాతిగా మరోసారి నిరూపించుకుంది. అంత్యోదయ రేషన్ కార్డుదారులకు 35 కేజీలు, మిగతా వారికి తల ఆరు కేజీల చొప్పున రాష్ట్రంలో 85 శాతం మంది తెలంగాణ ప్రజల కడుపు నింపుతున్న ఈ బృహత్కార పథకం చారిత్రాత్మకమని కొనియాడారు. ఆహార భద్రత పథకం, రేషన్ సరఫరా పథకం, ప్రజలకు 1.90 పైసలకే కిలో బియ్యం లాంటి అనేక సంస్కరణలతో పాటు ఉచిత సన్న బియ్యం పంపిణీ కూడా చరిత్ర సృష్టిస్తుందని అన్నారు. గత కెసిఆర్ పాలనలో నాణ్యమైన రేషన్ బియ్యానికి గతి లేదని, కెసిఆర్ తరచూ మాట్లాడుతూ హంగర్ ఇండెక్స్ లెక్కల ప్రకారం ఆకలి చావుల్లో తెలంగాణ ఉంది అంటూనే పేద ప్రజలకు నాణ్యమైన రేషన్ బియ్యం అందించడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 11 నెలలోనే ప్రతి నెల 11 వేల కోట్లు ఖర్చు అయినా కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల బ్రతుకులు మార్చాలి అన్న సంకల్పంతో కడుపునిండా అన్నం పెట్టే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. యావత్ భారత దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ మాత్రమే ఉంటుందని బిపి నాయక్ అన్నారు. సన్న ఒడ్లు రైతులకు ప్రోత్సాహకరంగా మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ 500 రూపాయలు ప్రకటించి రైతు బాంధవుడు, దార్శనీకుడిగా రేవంత్ రెడ్డి పేరు ప్రఖ్యాతలు గడిచారని అన్నారు. ప్రతిపక్షాలు పేదలకు అన్నం పెడుతున్న కార్యక్రమం పైన కూడా వివాదాస్పద విమర్శలు చేయడం రాజకీయాల్లో అత్యంత దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు. పేద ప్రజలు ఆనందంగా అన్నం తినే భాగ్యాన్ని కూడా ప్రతి పక్షాలు ఓర్వలేకపోతున్నారేమోనని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పలు కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి

తొర్రూరు, ఏప్రిల్ 1 వాయిస్ టుడే : రాష్ట్ర ప్రభుత్వ అవగాహన రాహిత్యం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని , ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఎండిన పంట పొలాలు పరిశీలించి పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు యాభైవేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి లు డిమాండ్ చేశారు. మంగళవారం తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామం కస్నా తండా లో నీళ్ళు లేక పంటలు ఎండిపోయిన పంటపొలాలను బీజేపీ ప్రతినిధి బృందం పరిశీలించింది.ఈసందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి కి వ్యవసాయం మీద అవగాహన లేకపోవడం వల్ల నియోజకవర్గం లో రైతాంగం తీవ్రంగా నష్టపోతోంది అని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గం లో రైతులకు ఒకవైపు దేవాదుల మరోవైపు శ్రీరాం సాగర్ జలాలు ప్రధాన నీటివనరు అని ఎమ్మెల్యే అవగాహనా రాహిత్యం , చేతకాని తనం వల్ల సరియైన సమయంలో సాగు నీళ్ళు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి నియోజకవర్గం లో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు.శాసన సభలో పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఏనాడూ రైతుల గురించి,రైతుల సమస్యల గురించి మాట్లాడ లేదని ఎద్దేవా చేశారు.పాలకుర్తి నియోజకవర్గంలో పంటలు ఎండిపోయిన రైతులకు ఎమ్మెల్యే తమ సొంత డబ్బులు చెల్లించి ఆదుకోవాలని అని డిమాండ్ చేశారు.పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులకు న్యాయం చేసే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా, మండల నాయకులు రంగు రాములు,కొలుపుల శంకర్, పల్లె కుమార్ , రచ్చ కుమార్,భాగాల నవీన్ రెడ్డి, బొచ్చు సురేష్,పైండ్ల రాజేష్, నూనె అనిల్,బి.సుధాకర్,కాగు నవీన్,,విష్ణు, కుమ్మరికుంట్ల శివ, పప్పుశెట్టి సంతోష్,గంధం రాజు,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,భాస్కరా చారి, సందీప్, మహేష్, శ్రీకాంత్, నరేష్,సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన అంటే నిర్బంధమా?





ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 1 ( వాయిస్ టుడే): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాల విక్రయం నిలుపుదల చేయాలి. అరెస్టు చేసి జైలుకు పంపిన విద్యార్థి సంఘం నాయకులను బేషరతుగా విడుదల చేయాలి. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సీనియర్ నాయకులు తోట నాగేశ్వరరావు వైరా:– హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాని నిరసిస్తూ సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ధర్నా నేపథ్యంలో వైరా పోలీసులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు,సీనియర్ నాయకులు తోట నాగేశ్వరరావు,పట్టణ కమిటీ సభ్యులు తోట కృష్ణవేణి లను తెల్లవారుజామున ముందస్తు అరెస్టు చేశారు. వైరా లో అరెస్టు సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సిపిఎం సీనియర్ నాయకులు తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు పోలీసులు అరెస్టు చేయడం సరికాదని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి ప్రపంచంలో గుర్తింపు కలిగిన యూనివర్సిటీ , యూనివర్సిటీ భూములు రాష్ట్ర ప్రభుత్వం విక్రయం నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు ప్రజల అత్యంత అనందం గా జరుపుకునే ఉగాది పండుగ రోజున భూములు స్వాధీనం కోసం ప్రభుత్వం జెసిబి,డ్రొజర్లు పంపి సదును చేయడం తో విద్యార్థులు యూనివర్సిటీ భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్ని విక్రయం చేయవద్దు అని ఉద్యమం చేయడం తో విద్యార్థులు పైన అత్యంత క్రూరంగా దాడి చేసి అరెస్టు చేసి జైలుకు పంపారు అని ,వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని కోరారు




# ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం ఏప్రిల్ 1 ( వాయిస్ టుడే ): ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ హృదయ్ స్కూల్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం డిస్టి బొమ్మను దగ్నం చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర శాసనసభలో సి.ఎం.తప్పుడు ప్రచారం చేశారు. కార్పోరేట్ శక్తులకు భూములను అమ్మిన రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టింది. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది. ఎస్ఎఫ్ఐ నాయకులు ఎర్రం నవీన్‌ను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు ఏక్కడ ఉన్నాడో చెప్పకుండా, ఫోన్ లాక్కొని అర్ధరాత్రి హించించి రిమాండ్ చేయటం, విద్యార్థలపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్సిటీని నిర్బంధించటం వంటి సంఘలనలకు నిరసనగా శాంతియుత కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే పోలీసులు అర్ధరాత్రి నుండి జిల్లాలలో ఎస్ఎఫ్ఐ నాయకులను 298 మందిని ఖమ్మం జిల్లాలో పలు మండల కేంద్రాలలో నాయకత్వాన్ని ముందస్తు అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య. మా పాలనలో నిర్బంధాలు ఉండవని అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటి ఖండిసస్తుంది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఇటువంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరు. ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ కోరుతుందనీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు జిల్లా నాయకులు వినోద్, వినయ్, మనోజ్, లోకేష్, వెంకటేష్, త్రినాథ్ పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో ప్రాంతీయ శిక్షణా కేంద్రాల సంఖ్య ఎంత..?

### లోక్ సభలో రఘురాం రెడ్డి

ఖమ్మం, ఏప్రిల్ 1 ( వాయిస్ టుడే): సహకార ప్రగ్యా పథకం పురోగతి వివరాలు తెలపాలని, దేశవ్యాప్తంగా ప్రాంతీయ శిక్షణా కేంద్రాల సంఖ్యను పెంచాలని యోచిస్తే.. ఆ వివరాలేమిటో చెప్పాల్సిందిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. దీనికి కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

**కేంద్రమంత్రి అమిత్ షా తెలిపిన వివరాలు ఇలా..**

నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ సీడీసీ) కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఒక చట్టబద్ధమైన కార్పొరేషన్.

కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ద్వారా ప్రవేశపెట్టిన ఒక ప్రత్యేక పథకమే ఈ..సహకార ప్రగ్యా.

సహకార సంఘాలు, సభ్యులను శక్తివంతం చేయడానికి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు నిర్వహించడం ప్రధాన లక్ష్యం.

అందులో భాగంగానే..సహకార సంస్థలను ఆధునీకరిస్తూ.. డిజిటలైజ్ చేస్తూ.. గ్రామీణాభివృద్ధిని కాంక్షిస్తున్నాం.శిక్షణ, పరిశోధన మరియు కన్సల్టెన్సీ వింగ్‌గా పనిచేస్తున్న లక్ష్మణరావు ఇనామ్‌దార్ నేషనల్ అకాడమీ ఫర్ కోఆపరేటివ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఎల్ఐఎన్ఏసీ) ద్వారా సహకార ప్రగ్యాను అమలు చేస్తున్నాం. 2018-19 నుంచి ఈ ఏడాది.. ఫిబ్రవరి 28వ తేదీ నాటికి..మొత్తం 1,95,567 మందికి లబ్ధి చేకూరింది.తెలంగాణ రాష్ట్రంలో పథకాన్ని అమలు చేయడానికి హైదరాబాద్ లో ఒక ప్రాంతీయ శిక్షణా కేంద్రం కలదు.

# మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు

## ఆగడు ఆగడాలపై నిరసన, ఖండన



ఖమ్మం, ఏప్రియిల్ 1 ( వాయిస్ టుడే): ఖమ్మం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం గోకినపల్లి లలిత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి హాజరై మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని నానాటికి మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఇటీవల మహిళపై జరిగిన సామూహిక అత్యాచార ఘటన తెలియజేస్తుంది అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ పేట లోని ఒక ఆలయం సమీపంలో మహిళపై ఏడుగురు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడడాన్ని ప్రగతిశీల మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తూ దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తుంది అన్నారు.

" మిస్ వరల్డ్ " ప్రపంచ సుందరి పోటీలు 2025 మే నెలలో హైదరాబాదులో జరగనున్నట్లు తెలంగాణ టూరిజం హెరిటేజ్ మరియు సాంస్కృతిక శాఖ ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రదర్శనకు కోట్లాది రూపాయలను కేటాయిస్తూ ఇది రాష్ట్రానికి చాలా లాభదాయకమని దండోరా వేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో పోరాట చరిత్ర గలది. నైజాం రాజులకు దొరలకు భూస్వాములకు పెత్తందారులకు ఎదురొడ్డి నిలిచిన పోరాట గడ్డ. రజాకార్లపై తిరగబడ్డ ఆత్మస్థైర్యం ఇక్కడి మహిళల సొంతం. శ్రమైక జీవన సౌందర్యానికి ప్రాధాన్యతనిచ్చే మహిళలను తల్లిగా చెల్లిగా గౌరవించే ఈ దేశంలో అర్ధ నగ్నంగా అంగాంగం గా కొలిచే సౌందర్యవతులుగా ప్రకటించే మిస్ వరల్డ్ పోటీలను ఈ దేశ మహిళలు ఎంత మాత్రం సహించరు ఇది వారి ఆత్మగౌరవానికి భంగకరమైనది.

ఈ అందాల పోటీల మీద పెట్టే కోట్లాది రూపాయల ఖర్చుతో గ్రామీణ హాస్టల్లో, పాఠశాలల్లో మంచినీళ్లు టాయిలెట్ సౌకర్యాలను, విద్యా వైద్య సౌకర్యాలను మెరుగుపరచవచ్చు. మహిళలకు యువతకు వ్యాయామశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయవచ్చు. పనిలో శిక్షణనిచ్చి పని నైపుణ్యాలను పెంచవచ్చు. మహిళలను అంగడి బొమ్మలను చేసి అందంగా ప్రదర్శనలు చేయించడం కాదు ఆత్మగౌరవంగా బ్రతికేటట్టు చేసే బాధ్యత ప్రభుత్వాలపై ఉందని మరవద్దు ప్రగతిశీల మహిళా సంఘం అందాల పోటీలను బహిష్కరిస్తుందని తెలిపారు. ఖమ్మం జిల్లా పరిశీల మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల మంగతాయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు సన్న బియ్యం తో పాటుగా 12 రకాల నిత్యావసర సరుకులను కూడా పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు తుడుము ఝాన్సీ, జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాపనేని శోభ, పరిమళ, లలిత, సరోజిని, చైతన్య హాజరయ్యారు.

## బండ రామేశ్వరపల్లిలో రక్తదాన శిబిరం విజయవంతం

### 27 యూనిట్ల రక్త సేకరణ.. రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేత



కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 1: కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం బండ రామేశ్వర్ పల్లి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్త విలువల కొరత కారణంగా మాజీ సర్పంచ్ భాశెట్టి మీనా నాగరాజు సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ వేసవి కాలం రావడంతో ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వలు లేకపోవడంతో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని,ఆపదలో ఉన్న వారి కోసం రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని,రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదాతలు ముందుకు వస్తేనే సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు,ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న బాశెట్టి నాగరాజును సన్మానించడం జరిగింది. 27 యూనిట్ల రక్తాన్ని సేకరించి రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాన సమూహ ఉపాధ్యక్షులు వెంకటరమణ,టెక్నీషియన్లు అమర్ ప్రమోద్,నాయక్,పోశెట్టి,ఫయాజ్ గ్రామంలోని యువజన సంఘాల సభ్యులు,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



## సన్న బియ్యం పంపిణీ పథకం వరం

### బూతుకూరి వెంకట్ రెడ్డి

కోదాడ /నడిగూడెం :ఏప్రిల్ 1(వాయిస్ టుడే ప్రతినిధి) నడిగూడెం మండలం లో, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో , సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపారు. నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ , భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని గొప్ప పథకం అని ,ఇది ప్రజల పాలిట గొప్ప వరం అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రణబోతు రామిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఏనుగుల వీరాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అల్వాల రామారావు, మా రిశెట్టి నరసింహారావు, గు జ్జా అంజి, మీడియా ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు బారి వెంకన్న ,పలువురు మహిళలు పాల్గొన్నారు.

# చేపల ఫారం మాయం-2

### ఆర్టీఏ చట్టం ద్వారా అధికారులు ఇచ్చిన పత్రాలలో పట్టాదారులు మారిన వైనం..


**1973 లోని చేపల ఫారం స్థలం**
**1975-76లో పట్టాగా మారిన వైనం**

**1975-76 లో పట్టా అయితే**
**1974లోనే కౌలుకు ఎలా ఇచ్చారు?**

**1973 నుండి 1985 వరకు గ్రామపంచాయితీ**
**చేపల ఉత్పత్తి జరుగుతుంటే భూమి**
**కౌలుకు ఎలా ఇచ్చారు?**

**కౌలుకు ఇస్తే కబ్జాలో కబ్జాలో**
**చేపల ఫారం ఎలా ఉంది?**





### మా రికార్డుల్లో లేదు...


ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని ఎల్లపూర్ గ్రామ శివారు 246/1లో చేపల ఫారం కు(చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం) 1973లో నాటి కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యం శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే.. అయితే 1973లో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రానికి కావలసిన స్థలం చకిలం రాజలింగం 2.16గుంటలు విరాళంగా ఇచ్చారని ఒక పక్క గ్రామస్తులు చెబుతున్నారు. అయితే 'తెలివి మీరిన కొన్ని అవినీతి చేపలు' కొన్ని 1975-76 మధ్య కాలంలో పట్టాకు ఎక్కినట్టు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. 1973లో చకిలం రాజలింగం తనకు చెందిన భూమిని గ్రామపంచాయితి కి విరాళంగా ఇస్తే 1975-76 మధ్య కాలంలో సర్వే నెంబర్ 246/1 వేరే వారు ఎలా పట్టాదారులు గా మారారు? 1975-76 మధ్య కాలంలో పట్టాదారులుగా మారిన వారు అంతకు ఒక సంవత్సరం ముందు వేరే వ్యక్తికి ఎలా కౌలుకు ఇచ్చారనేది ప్రశ్నార్థకంగా మారింది.. ఒకవేళ వారు నిజంగానే 246/1 లోని హూమిని కౌలుకు ఇస్తే 1973నుండి 1985 వరకు సర్వే నెం. 246/1లో చేపల ఉత్పత్తి కేంద్రం ఎలా నడిచింది? సర్వే నెం. 246/1లో భూమిలో చేపల ఫారం భవనాలు,పాండ్ లు నిర్మాణం జరుగుతుంటే మరి పట్టాదారుడు మరియు కౌలుదారు ఎందుకు నిర్మాణాలు అడ్డుకోలేదు? ఎందుకు కాల్చలేదు? ఒకవేళ 1975-76 మధ్య కాలంలో చకిలం రాజలింగం వద్ద నుండి ప్రస్తుతం ఉన్న పట్టాదారులు గా ఉన్న వ్యక్తులు కొనుగోలు చేసి ఉంటే అంతకు ముందే అంటే 1973 లో చేపల ఫారం కు సంబంధించిన నిర్మాణాలు ఉండగానే కొన్నారా? ఇన్ని సందేహాలు తలెత్తుతున్నాయి.

అధికారులకు చేపల ఫారం భవనాలు కూల్చుతుంటే వారికి కండ్లు ఉన్నాయా లేవా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

### చేపల ఫారం రికార్డుల్లో లేదాట..

మండలానికి సంబంధించిన రెవెన్యూ రికార్డుల్లో అసలు ఎల్లపూర్ లో చేపల ఫారం (చేపల ఉత్పత్తి కేంద్రం) లేదని మండలంలోని ఒక అధికారి అంటున్నారు. ఎల్లపూర్ లో గతంలో చేపల ఫారం లేకపోతే మరి ఈ భవనాలు ఎవరివి అని, 2008-2009వరకు ఉన్న పహాణీల లో సర్వే నెం. 246/1 లో అనుభవదారుడు (కబ్జాకాలంలో) చేపల ఫారం అని ఎందుకు ఉందని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

అవినీతి సొమ్ము కోసం ఆశపడి చివరకు సమాచార హక్కు చట్టంలో కూడా అబద్ధాలు చెబుతున్న



## ఏడవ గ్యారంటీకి సమాధి.. నిర్బందలతో పాలన: నున్నా నాగేశ్వర్రావు



ఖమ్మం, ఏప్రియల్ 1(వాయిస్టుడే): తెలంగాణలో నిర్బంధాలు, అడ్డుగోడలు, అక్షలుండవు,ప్రజలకు అరు గ్యారంటీలతో పాటు 7 వ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని గొప్పగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఆచరణలో తెలంగాణలో నిర్బందల పాలన కొనసాగిస్తున్నాది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కూడా ఇలాగే వివరించిందని, నా వివరించడం వల్ల ప్రజలకు దూరమైందని గుర్తు చేశారు. వారిలాగా మీరు కూడా వ్యవహరిస్తే భవిష్యత్తులో ప్రజలకు దూరమయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రజాస్వామ్యంలో తమ సమస్యల్లో పరిష్కారం కొరకు నిరసనలు తెలియజేయటం ప్రజాస్వామ్య హక్కు, వాటిని పోలీసుల ద్వారా అణిచి వేయడం, నిర్బంధించడం సిగ్గుచేటు. ఇలా వ్యవహరించడంలో మీకు ౨=ా కు తేడా ఏమిటని విమర్శించారు.

హైదారాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ చెందిన 400 ఎకరాల భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం రియల్ ఎస్టేట్ మాఫియా ప్రభుత్వంలాగా వ్యవరిస్తున్నది ఉద్యమాలను, నిరసనలను,సమావేశాలను నిషేధిస్తూ ఉత్తర్వులివ్వడం, విద్యార్థులపై నిర్బంధం ప్రయోగించడం,అక్రమ కేసులు పెట్టడం చేసింది. భూములను కాపాడుకోవడం కోసం సీపీఎం ఛలో యూనివర్శిటీ కి పిలుపునివ్వడం జరిగింది. ఖమ్మం జిల్లా నుంచి హైదారాబాద్ వెళుతున్న %జూవీ%, ప్రజా సంఘాల నాయకులను జిల్లా వ్యాప్తంగా ఈ రోజు తెల్లవారు జామున 3 గం.ల నుంచే ఇండ్లల్లకు వెళ్లి ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బందించడం జరిగింది. ఈ నిర్బందాలతో ప్రజా ఉద్యమాలను అణిచివెస్తు ,ప్రజల ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసం చేసే కుట్రలను విరమించుకొవాలి. %ఎజఖ% భూముల అమ్మకాలను నిలిపివేయాలి,సంస్థకే భూములు అప్పగించాలి.



## పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 1 (వాయిస్ టుడే): ప్రతి పేదవారి ఇంటికి సన్న బియ్యం చేరాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్న బియ్యం అందాలని పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ఉగాది కానుకగా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందజేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విచ్చిన్నం చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను సరి చేసుకుంటూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ప్రభుత్వం యువతను ప్రోత్సహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాండ్ల సమ్మయ్య ,మహంకాళి శ్రీనివాస్,మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి ,పుల్లూరికళ్యాణ్ ,కనకరాజు మెట్ట సుధాకర్ ,బత్తుల వేణు ,మస్కం సంపత్, సంఘ రవి ,ఉప్పులేటి సురేష్, బోనగిరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## BJYM రాష్ట్ర అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో చలో HCU



కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 1: కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీ భూములని అమ్మడాని వ్యతిరేకిస్తూ భారీగా BJYM నాయకులు కార్యకర్తలతో చలో HCU కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దానిలో భాగంగా బీజేవైఎం నాయకులు చేస్తున్న పోరాటానికి గుంపు మేస్త్రి బయపడి బీజేవైఎం నాయకులను అక్రమ అరెస్టులు చేయించడం జరిగింది. యూనివర్సిటీ భూములను కాపాడుకోవడం కోసం భారతీయ జనతా యువమోర్చా ఎన్ని ఉద్యమాలైన చేయడనికి సిద్ధమే మీ రాష్ట్ర ప్రభుత్వ ఉడుత ఊపులకు భయపడే కార్యకర్తలు లేరు.

## యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు గైని భారతి



కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 1: సదాశివనగర్ మండలంలోని వివిధ గ్రామస్తులు నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన యువత దరఖాస్తు చేసుకుని, సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గైని భారతి కోరారు. సోమవారం ఆమె ఒక ప్రకటనలో ఈ వివరాలు వెల్లడించారు. ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు ప్రత్యేకంగా రాజీవ్ యువ వికాస్ పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలవుతున్నదని తెలిపారు. యువత, వారి కుటుంబ సభ్యులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఆరు సూచనలతో ఆర్థిక మద్దతు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వయం ఉపాధి పొందేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది యువతకు వేల కోట్ల రూపాయల సహాయంతో ఉపాధి అవకాశాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను అర్జీదారు డౌన్ లోడ్ చేసుకొని, దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, విద్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను జత చేసి సంబంధిత మండల ఎంపిడిఓ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇట్టి అవకా శాన్ని మండలంలోని అర్హులైన నిరుద్యోగ యువతి యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండిస్తూ, భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలని సిపిఎం డిమాండ్

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందూరి చంద్రశేఖర్

కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 1 : హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కందురి చంద్రశేఖర్ కోరారు.




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని చంద్రశేఖర్ డిమాండ్ చేసినారు.



## వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ తాజా మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 1: కామారెడ్డి మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డంఇందు ప్రియా తన కుటుంబ సభ్యులతో పాటు కామారెడ్డి పట్టణ ప్రజల సుఖసంతోషాలు ఉండాలని కామారెడ్డి మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి. మంగళవారం వేములవాడలో రాజరాజేశ్వర స్వామిని, దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆమె దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో పాటు రైతులు పాడిపంటలు బాగా పండాలని పూజలు చేసినట్టు తెలిపారు.



## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### తుంబూరి దయాకర్ రెడ్డి

పాలేరు, ఏప్రిల్ 1(వాయిస్ టుడే..): కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, పేదలకు సంక్షేమ పథకాలు అందజేయటమే ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని మంగళవారం పెద్దతండా,తీర్థాల, మంగాపురం తండా గ్రామాల్లో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. ప్రతి పేదవాడు తృప్తిగా భోజనం చేయాలనే సద్దుదేశ్యంతో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు వివరించారు. లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## డీఎస్పీ పోస్టు సాధించి అర్హతగా నిలిచారు బసా ఉదయ్ కిరణ్ కుమార్



కామారెడ్డి వాయిస్ టుడే ఏప్రిల్ 1 : గ్రూప్ వన్‌లో ప్రకటించిన ర్యాంకులను కామారెడ్డి జిల్లాకు చెందిన మాచారెడ్డి మండలం చిన్నాలచ్చ పేట గ్రామానికి చెందిన భూసా ఉదయ్ కిరణ్ కుమార్ లలిత ఉదయ్ కుమార్ లకు జన్మించిన ఉదయ్ కిరణ్ గ్రూప్ వన్ లో 67వ ర్యాంకు సాధించి కామారెడ్డి జిల్లాలో డీఎస్పీ సాధించిన తన తండ్రి కరెంటు డిపార్ట్మెంట్లో లైన్మెన్ గా తన తల్లి ఫార్మా కంపెనీలో జాబ్ చేస్తూ తనని చదివిపిస్తూ నివసిస్తున్నారు తాజాగా ప్రకటించిన జాబితాలో గ్రూప్ వన్ పోస్టు 67వ ర్యాంకు సాధించి డీఎస్పీ పోస్టు సాధించి అర్హతగా నిలిచారు

## పేద ప్రజల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి

పాలేరు,ఏప్రిల్ 1 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం హైదర్ సాయిపేట, జల్లేపల్లి గ్రామంలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ రామసహాయం నరేష్ రెడ్డి ప్రారంభించారు. సందర్బంగా వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం కొనియాడారు.. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన ప్రభుత్వం ఉద్దేశం వివరించారు. ఈ కార్యక్రమలొ ప్రభుత్వ అధికారులు డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు, ఆర్ఐ వీరయ్య, మండల మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్,మండల నాయకులు పొట్ల కిరణ్,సిరిగద్దె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్,అబ్దుల్ కలాం,షేక్ సైపుద్దీన్,చిమ్లా కోటి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, తురక వేణు తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ అరెస్టులను ఖండించాలి.......

పాలేరు, ఏప్రిల్ 1(వాయిస్ టుడే ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్సియు భూములను రక్షించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమానికి వెళుతున్న నాయకులను మంగళవారం కూసుమంచి పోలీసులచే ముందస్తు అరెస్టులు చేయించడం కాంగ్రెస్ ప్రభుత్వం అపజాస్వామ్య పాలనకు నిదర్శనమని మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఏడవ గ్యారెంటీగా ప్రజా పాలన కొనసాగిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అభివర్ణించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను కొనసాగించకుండా ప్రజల యొక్క కనీస సమస్యలను చెప్పుకోవడానికి వీలు లేని విధంగా ముందస్తు అరెస్టుల కోసం ఫోన్లు చేసి నాయకులను పిలిపించడం, పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టడం అనైతిక చర్యగా సిపిఎం భావిస్తూన్నదని పేర్కొన్నారు. సిపిఐ (యం) మండల నాయకులు మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్,మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు చీర్ల రాధాకృష్ణ,జగదీష్ తదితరులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్ లో ఇలాగే కొనసాగితే గత ప్రభుత్వాలకు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా అక్రమ అరెస్ట్ లు కాకుండా ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించే పోరాటాలకు ఆటంకాలు కల్పించకుండా ప్రజాస్వామ్యంగా వ్యవహారించాలని హితవుపలికారు.

## దర్జాగా ఇసుక దందా పట్టించుకోని అధికారులు

**ప్రకృతి వనరులను దోచుకుంటున్న పట్టించుకునే నాథుడే లేడా**

**రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం యదేచ్చగా విక్రయం**




వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 2 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఇసుక మాఫియా ఆగడాలు రోజురోజుకు చెలరేగిపోతున్నాయి రోడ్డుపై దర్జాగా ఇసుక దందా కొనసాగిస్తున్నారు గత కొద్దిరోజులుగా హుస్నాబాద్ పట్టణంలోని చుట్టుపక్కల వాగులలో ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము తీసుకుంటున్నా రు అంతేకాకుండా అధిక ధరలకు సిండికేట్ గా ఏర్పడి విక్రయిస్తున్నారు దాదాపు ఉదయం 11 గంటల సమయంలో హుస్నాబాద్ పట్టణంలో రోడ్డుమీద పది నుంచి పదిహేను ట్రాక్టర్ దాకా స్పీడ్ గా వెళ్తూ ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి అయితే ప్రభుత్వ పథకాల పేరు చెప్పి ఇసుక దందాను కొనసాగిస్తున్నారు దీనికి రెవెన్యూ అధికారులు సహకరిస్తున్నారని ప్రజల్లో గుసగుసలు వినబడుతున్నాయి ఇదంతా తంతు జరుగుతున్న కనీసం తనిఖీలు కూడా నిర్వహించడం లేదు అంతే ఇందులో ఆంతర్యం ఏమిటి హుస్నాబాద్ మండలంలో రెవెన్యూ అధికారులు ఉన్నారా అనే అనుమానం ప్రజల్లో కలుగుతుంది అసలే ఒకవైపు భూగర్భ జలాలు ఇంకిపోయి రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే మరోవైపు ఇసుకను ఎదేచ్ఛగా తరలించడం తో ఇసుకసురులు అడ్డు అదుపు లేకుండా ఇసుకను తరలిస్తున్నారుఇకనైనా అధికారులు స్పందించి ప్రకృతి వనరులను దోచుకోకుండా కాపాడాలని హుస్నాబాద్ ప్రజలు కోరుకుంటున్నారు అధికారులు ఇకనైనా దాడులు నిర్వహించి అక్రమ ఇసుక దందా అని నిలువరిస్తారో లేదో వేచి చూడాల్సిన అవసరం ఉంది.

## బెట్టింగ్ యాప్‌ల పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు



కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 1: యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, IPL బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు సూచించారు. తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, ప్రజలు ఈ యాప్‌లకు బానిసలుగా మారి, అప్పులపాలై ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని ఎస్పీ గారు పేర్కొన్నారు. IPL క్రికెట్ బెట్టింగ్‌ల వల్ల యువత ఆర్థికంగా నష్టపోయి చివరకు ఆత్మహత్యలకు కూడా పాల్పడే అవకాశముందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ నిర్వహణపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలని, వారి నిత్యకార్యాలను గమనించి అవసరమైన సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్‌లు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వహకుల ఆధ్వర్యంలోనే ఈ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, ఈ యాప్‌లను ఉపయోగించడంతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, సమాచారాన్ని అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.



## కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

ఆసిఫాబాద్ జిల్లా, కాగజనగర్, వాయిస్ టుడే : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్ రేషన్ షాప్‌లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లతో కలిసి ఆయన కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఒక్కో లబ్ధిదారుడికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యం ద్వారా పేదలకు మరింత లాభం చేకూరనుందని, అందరూ ఈ బియ్యాన్ని ఇంట్లో వండుకుని ఉపయోగించుకోవాలని, దాళారులకు విక్రయించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ ఎమ్మార్వో కిరణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు సీడం గణపతి, షబ్బీర్, శరత్ ముదిరాజ్, రేషన్ షాపు డీలర్లు ఉమేష్ బంగ్, లడ్డు బాబు, తూదూరు విజయ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఖండించండి

### హెచ్ సి యు భూముల అమ్మకాన్ని వెంటనే ఆపాలి

### ఏప్రిల్ 2న మండల, పట్టణ కేంద్రాల్లో లిజరిగేనిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు



సూర్యాపేట, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద, సిపిఎం కార్యకర్తలపై పోలీసుల నిర్బంధాన్ని, ఖండిస్తూ హెచ్ సి యు భూముల వేలంపాటంను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 2న సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని కోరారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని ఆయన విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనావిరమించుకోవాలనిడిమాండ్చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జె. నరసింహారావు, దండ వెంకటరెడ్డి, పులుసు సత్యం, మేకన బోయిన శేఖర్, వీరబోయిన రవి, వల్లపు దాసు సాయికుమార్, మేరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చారిత్రాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

### భారతదేశంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలబెట్టడంలో మేము ముందుంటాం

### పేదరికం లేని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 2 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలని లో పౌరసరఫరాల శాఖ తెలంగాణ ప్రభుత్వం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవం.. ముఖ్యఅతిథిగా హాజరైన రవాణామరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. ప్రజాపాలన ప్రభుత్వంలో అందరికీ ఆహార భద్రత దేశంలోని చారిత్రాత్మక నిర్ణయం .. తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలకు సన్న బియ్యం పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి , హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, పిఏసి చైర్మన్ శివయ్య మంత్రి పొన్నం ప్రభాకర్ దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. మొన్న ఉగాది రోజు నల్గొండ జిల్లా హుజూర్నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు

17263 చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించాం.. గతంలో దొడ్డబియ్యం ఇస్తే ఇంటికి చేరే ముందే వేరే వాళ్ళకి అమ్మడం చౌక ధరల దుకాణాలకి వాపసు ఇవ్వడం జరిగేది. ఇకనుండి సన్న బియ్యం తీసుకోకుండా ఎవరు ఉండరు..ప్రభుత్వం అందరికీ ఆరోగ్యాలు బాగుండాలి అని మారుతున్న కాలానికి అనుగుణంగా సౌకర్యాలు కలగజేయాలని సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది మహిళా సంఘాలకు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడానికి పావలా వడ్డీని ప్రభుత్వమే జమ చేస్తూ మిమ్మల్ని భాగస్వామిలని చేస్తుంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ అందిస్తుంది.. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు చేస్తున్నారు తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తుంది రాష్ట్రం ఏడు లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి.. సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ గత ప్రభుత్వం చేసిన అప్పుల వడ్డీలు చెల్లిస్తుంది రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తి చేశాం మీ అందరి ఆశీర్వాదంతో అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తాం అనారోగ్యానికి సంబంధించి హాస్పిటల్ లో ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు ఉన్నాయి గురుకుల హాస్టల్ 40 శాతం మెస్ చార్జీలు,200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచాం సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక నిర్ణయం మీ అందరి ఆశీర్వాదం ఈ ప్రభుత్వానికి ఉండాలి.

## సంఘాన్ని భలోపేతం చేద్దాం

### పడిశాల శేషయ్య

పాలేరు, ఏప్రిల్ 1 (వాయిస్ టుడే ): కూసుమంచి మండల భవన నిర్మాణం కార్మిక సంఘం సిడబ్ల్యూ ఎఫ్ఐ(సీఐటియూ అనుబంధం) ఆధ్వర్యంలో ప్రతీ సభ్యులు గ్రామాలలో పర్యటించి సహచర కార్మికులకు సంఘం విధి, విధానలు, సిద్ధాంతాలు వివరించి,వారిని చైతన్యం పరిచి మన సంఘంలో చేరే విధంగా మనమంతా కృషి చేద్దామని అధ్యక్షులు పడిశాల శేషయ్య సూచించారు. మంగళవారం కూసుమంచిలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రపంచం కార్మికుల దినోత్సవం అయిన మే డే వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అయన మాట్లాడుతూ.. ఈ నెలలో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కూసుమంచి గ్రామం కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకొన్నారు. నూతన అధ్యక్షులుగా మంద శ్రీనివాస్ కార్యదర్శిగా దిగుంట్ల ఉపేంద్ర చారి తో పాటుగా మరో 7 సభ్యులను నియమించుకొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మాజీ మండల కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు,భవన నిర్మాణం సంఘం మండల కార్యదర్శి భూక్యా హుస్సేన్,వర్కింగ్ ప్రెసిడెంట్ పోశం నాగార్జున, ఉపాధ్యక్షులు దిగుట్ల ఉపేంద్ర చారి,సహాయ కార్యదర్శి శానం కృష్ణ, గౌరవ అధ్యక్షులు పదిర శ్రీనివాస్, కుసుమంచి గ్రామ అధ్యక్షులు మంద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ మరియు ఆన్లైన్ గేమింగ్‌కి మానుకోండి..

### జిల్లా ఎస్పీ డి. జానకి




వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 1 : యువత,విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత గేమింగ్ ప్లాట్‌ఫార్మ్, మరియు ఐపీఎల్ బెట్టింగ్‌లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.తక్కువ సమయంలో పెద్ద మొత్తం సంపాదించాలనే ఆకాంక్షతో, యువత ఈ అక్రమ గేమింగ్, బెట్టింగ్ యాప్స్ కు బానిసలుగా మారి, ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, చివరకు ప్రాణాలు కోల్పోతున్నారు," అని ఆందోళన వ్యక్తం చేశారు.ఆన్‌లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్స్, ఇతర గేమింగ్ యాప్స్‌పై తెలంగాణ పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసిందని, ఆధునిక సాంకేతికత సాయంతో ఇటువంటి అక్రమ కార్యకలాపాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు .ఐపీఎల్ బెట్టింగ్ వలన యువత పెద్ద మొత్తంలో మానసికంగా ఒత్తిడికి గు అయితున్నారు కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ కఠిన నిఘా పెట్టిందని తెలిపారు. సైబర్ నేరగాలో నా పడకండి మీ బ్యాంక్ ఖాతాలో వివరాలు సైబర్ నేరగాల చేతుల వెళ్లే ప్రమాదం ఉందని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు తెలియజేశారు.

## ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 1: అనంతరం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలో నూతనంగా అనుమతులు వచ్చిన వి.కే ఓసి ప్రాజెక్ట్ స్థితిగతులు గురించి సంబంధిత అధికారులతో జికే ఓసి నందు సమీక్షించి త్వరితగతిన వీకేఓసి బొగ్గు ఉత్పత్తి ని ప్రారంభించాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం చైర్మన్ ప్రోద్బలం మరియు సహకారం అనుమతులు మంజూరు కావడం అయిందని తెలియజేశారు.


అనంతరం గత ఆర్థిక సంవత్సరం 2024-25 నకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 143 లక్షల టన్నులు (వీకేఓసి కు నిర్దేశించిన లక్ష్యాన్ని మినహాయింపు చేసి) గాను 144.18 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని 100.5% తో సాధించడం జరిగింది ఈ ఉత్పత్తి సాధనలో ప్రధాన పాత్ర పోషించిన జే.వి.ఆర్ ఓసి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 112 లక్షల టన్నులకు గాను 114.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని నేటి వరకు రక్షణతో సాధించి సింగరేణి సంస్థ కు పెద్దన్న పాత్ర పోషిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఇలాగే రానున్న ఆర్థిక సంవత్సరాలలో కూడా ప్రధాన పాత్ర పోషిస్తూ సింగరేణి అభివృద్ధిలో ముందు వరుసలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అలాగే చైర్మన్ మాట్లాడుతూ ఈ అధిక ఉత్పత్తి సాధించుటలో భాగస్వాములైనటువంటి సత్తుపల్లి లోని జేవిఆర్ఓసి మరియు కిష్టారం ఓసి ఉద్యోగులను, అధికారులను అలాగే ఉత్పత్తి అయిన బొగ్గును రవాణా చేసిన జెవిఆర్ సిహెచ్ పి వారిని మరియు యూనియన్ ప్రతినిధులను ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధనలో ముందుండి నడిపించిన ఏరియా జిఎం ఎం.షాలేం రాజు కి ఏరియా ఉద్యోగులకు, అధికారులకు యూనియన్ ప్రతినిధులకు అలాగే ప్రతి విషయాన్ని ప్రజలందరికీ చేరవేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియా బొగ్గు ఉత్పత్తిలో నెలకొల్పిన రికార్డులను చైర్మన్ ప్రస్తావించారు.

## అన్నపై గొడ్డలితో దాడి చేసిన తమ్ముడు

### వారించబోయిన వదినపై కూడా దాడి

### ఇరువురికి తీవ్ర గాయాలు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 2 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండల కేంద్రంలో మంగళవారం ఉదయం జన్నారపు కుమారస్వామి తన తండ్రి ద్వారా తనకు సంక్రమించిన పాత ఇంటిని చదును చేసి ఇల్లు నిర్మించుకుందామని వెళ్లిన క్రమంలో అక్కడ ఉన్న కట్టెలను తీస్తుండగా తన తమ్ముడు అయినా జన్నారపు శ్రీనివాస్ అక్కడికి వచ్చి కుమారస్వామి తో అకారణంగా గొడవకు దిగాడు దుర్భాషలాడుతూ కొట్టడానికి మీదికి వెళ్లి గొడ్డలితో దాడి చేయడానికి ప్రయత్నం చేయడంతో అతని వెంట శ్రీనివాస్ భార్య కూడా వెళ్లి కుమార్ స్వామి పై వెనుక నుంచి కట్టెతో దాడి చేసింది మరియు శ్రీనివాస్ తన అన్న కుమారస్వామిని గొడ్డలితో కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు దీనితో కుమారస్వామికి తీవ్ర రక్తస్రావం జరిగింది మరియు అతని భార్య కవితకు తలకు గాయమైంది ఇరువురిని 108 వాహనం ద్వారా హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. అయితే హుస్నాబాద్ ఆసుపత్రిలో బాధితురాలు కవిత 100కు డయల్ చేసి చెప్పడంతో హుటాహుటిన అక్కన్నపేట ఎస్సై విజయ్ కుమార్ మరియు హుస్నాబాద్ పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారువారు పిటిషన్ ఇవ్వమని తదుపరి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది గాయపడ్డ బాధితులు ఇరువురు హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.



## ఆరె కులస్తులను సెంట్రల్ ఓబీసీలో చేర్చాలి

### - సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు

ఆసిఫాబాద్ జిల్లా, కాగజనగర్, వాయిస్ టుడే : న్యూ ఢిల్లీలో ఈరోజు రాజ్యసభ సభ్యులు మరియు భారతీయ జనతా పార్టీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డా. లక్ష్మణ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో ఆరె కులస్తులు అధికంగా ఉన్నారని, వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ (డి) కేటగిరీలో గుర్తిస్తున్నప్పటికీ, జాతీయ ఓబీసీ జాబితాలో వారి పేరు లేకపోవడం వల్ల జాతీయ విద్యా మరియు ఉపాధి సంస్థల్లో వారికి అవకాశాలు దొరకడం లేదని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన డా. లక్ష్మణ్ గారు, జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఇప్పటికే ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని, కేంద్ర కేబినెట్ ఆమోదంతో త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.



## సన్న బియ్యం పథకాన్ని ప్రజలు స్వదియోగం చేసుకోవాలి : ఎమ్మార్వో శ్రీనివాస్

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : (జడ్చర్ల/రాజాపూర్/ నవాబు పేట్ మండలం లో పలు గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని పంపిణీ కార్యక్రమాన్ని నవాబు పేట్ మండలం ఎమ్మార్వో శ్రీనివాస్ ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్వో మాట్లాడుతూ సన్న బియ్యాన్ని పథకాన్ని పంపిణీ అమలు చేసిన సందర్భంగా ప్రతి పేదవాడు మూడు పూటలు భోజనం అందించాలనే తపనతో కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సన్న బియ్యం పథకాన్ని ప్రజలు స్వదియోగం చేసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ హర లింగం , మైసమ్మ చైర్మన్, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార బాధితురాలికి ప్రభుత్వం అండ..

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ

### జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి



(జడ్చర్ల) ఏప్రిల్ 1: ఊరుకొండ పేట అత్యాచార ఘటనలో బాధితురాలికి ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ సంఘటన లో నిందితులు ఎవరైనాప్పటికీ వారిని కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఊర్కొండ పేట ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఒక వివాహిత మహిళపై సామూహిక అత్యాచార సంఘటన జరిగిన నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి స్థానిక ఆలయ అధికారులు పోలీస్ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊర్కొండ పేట ప్రాంతం నుంచి మొదటిసారి జెడ్పిటిసి సభ్యుడిగా గెలిచారని ఆ తరువాత ఆయన ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి ఊర్కొండ పేట ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు జరిపించారని తెలిపారు. తాను కూడా ఎమ్మెల్యే ఎన్నికలలో తన బీఫామ్ ను ఆంజనేయస్వామి పాదాల వద్ద పెట్టి పూజించిన తర్వాతనే నామినేషన్ దాఖలు చేశానని చెప్పారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ ఆలయ సమీపంలో జరిగిన ఈ సంఘటనను సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా పరిగణిస్తున్నారని, ఈ విషయం గా తనతో సీఎం ఫోన్లో మాట్లాడారని అనిరుద్ రెడ్డి వివరించారు. జరిగిన సంఘటనలో 8 మంది నిందితులు ఉన్నారని చెప్తుండగా వారిలో ఆరు మంది బిఆర్ఎస్, ఇద్దరు బిజెపి పార్టీలకు చెందిన వారు ఉన్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. అయితే ఏ పార్టీ నాయకులైన ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడమని చెప్పరని అందుకే నిందితులు ఏ పార్టీ చెందిన వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్ని పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని, ఇప్పుడు రాజకీయాలు ముఖ్యం కాదని బాధితురాలికి న్యాయం చేయడ%శీ%,అండగా ఉండడమే ప్రధానమని పేర్కొన్నారు. ఇలాంటి విషయాలపై పోలీసులు కూడా నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 2 ఏప్రిల్ 2025

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయాన్ని ఆపేంతవరకు పోరాడుతాం

**అక్రమ అరెస్టులను ఖండించాలి**

**సిపిఎం పార్టీ వేములపల్లి మండలకార్యదర్శి పాదురు శశిధర్ రెడ్డి**



వేములపల్లి ఏప్రిల్ 1 (వాయిస్ టుడే ): సిపిఎం నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం పట్ల సిపిఎం మండల కార్యదర్శి పాదురు శశిధర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం సిపిఎం నాయకులను అరెస్టు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో 400ఎకరాల భూమి ని వేలం వెయ్యడానికి కంకణం కట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పోరాడుతున్న విద్యార్థి లోకం పై పోలీ సులు ఉక్కుపాదం మోపడం దుర్మార్గం అన్నారు. విశ్వవిద్యాలయాలు పరిశోధక కేంద్రాలుగా ఉండాలి తప్ప ప్రభుత్వ కాండతో నిత్యం ఆందోళనలు పోలీసుల నిర్బంధంతో ఉండడం ఈ దేశానికి రాష్ట్రానికి ప్రమాదం అన్నారు. అరెస్ట్ అయిన వారిలో చల్లబట్ల ప్రణీత్ రెడ్డి పుట్టల సైదులు ఉన్నారు



## ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు: సిఐ సుబ్బారెడ్డి

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్-01 వాయిస్ టుడే: ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి అన్నారు.సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ వలస నీలయ్య తల్లిదండ్రులు వలస కాంతమ్మ-వీరేశం ల జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి హాజరై,చలివేంద్రం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, ఎండాకాలం మంచినీరు చాలా ముఖ్యమైనదని, నీరు ఎక్కువగా సేవించని వారికి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని, బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల సౌకర్యార్థం త్రాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు లయన్స్ క్లబ్ వారిని అభినందిస్తున్నామని అన్నారు. వల్స నీలయ్య మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, ఏప్రిల్, మే నెలలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని, ప్రయాణికులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో తెలంగాణ చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో- ఆర్డినేటర్ వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్ కార్యదర్శి పిట్టల వెంకటేశం, కోశాధికారి పూసాల సాంబమూర్తి సభ్యులు పెరుమండ్ల హర్ష చక్రవర్తి, దావల్ల నరేందర్, ఆడెపు సదానందం,ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు..



## ఆ ప్రక్రియను ఆపండి వన్య ప్రాణులను కాపాడండి: ఎంపీ డీకే అరుణ

**పర్యావరణ శాఖ మంత్రికి విజ్ఞప్తి పత్రం అందజేత**

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 1 : తెలంగాణ రాష్ట్ర సర్కారుపై వైఖరిపై కేంద్ర ప్రభుత్వానికి బీజేపీ ఎంపీల ఫిర్యాదు మంగళవారం ఢిల్లీలో కేంద్ర పర్యావరణశాఖ మంత్రిని కలిసిన బీజేపీ ఎంపీలు హెచ్‌సీయూ భూముల వేలం వివాదంపై స్పందించాలిని కేంద్ర మంత్రి కేంద్ర ఎన్వైరాన్‌మెంటల్ మినిష్టర్ భూపేందర్ యాదవ్ కు ఫిర్యాదు పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆధ్వర్యంలోను కలిసిన కేంద్ర మంత్రులుకిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఎంపీలు , ఎంపీలు డీకే అరుణ, ఈటెల, రఘునందన్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నాగేష్ వేలాదిగా నెమళ్ళు, జింకలు, ఇతర వన్యప్రాణులకు నిలమైన హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలని వినతిపత్రం రాత్రికి రాత్రి నిర్బంధంగా వన్యప్రాణనులపైకి బుల్డోజర్లు తోలుతున్నారని ఫిర్యాదు ఈ భూముల వేలం ద్వారా వేల సంఖ్యలో వన్యప్రాణాలు మృతి చెందుతున్నాయని కేంద్ర మంత్రికి వివరించిన బీజేపీ నేతలు పర్యావరణానికి విఘాతం కలుగుతుందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన బీజేపీ నేతలు వెంటనే రాష్ట్ర సర్కారు వేలంపాటు ప్రక్రియ ఆపేసేలా ఆదేశాలివ్వాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు

## విరమణ ఉద్యోగానికి మాత్రమే... ఉద్యమానికి కాదు

**సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

**CITU జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్.**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 1 : సింగరేణి ఉద్యమ నాయకుడు, సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సురం ఐలయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమం. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు కామ్రేడ్ సురం ఐలయ్య జీవితం కార్మికుల, కర్షకులకు అంకితం ఇచేలా భవిష్యత్ కార్యాచరణ ఉండేలా నిర్ణయం తీసుకోవాలి అని సీపీ ఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు , సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ అన్నారు. నేడు సింగరేణి మెయిన్ స్టోర్ లో ఉద్యోగ విరమణ కార్యక్రమం లో పాల్గొని ప్రసంగించారు. ఐలయ్య జీవితం విద్యార్థి దశ నుండి పోరాట పటిమ గల వ్యక్తిగా ఎదిగాడని , యువజనిడుగా, కార్మికనాయకుడిగా ఏనాడు ఖాళీగా ఉండే వారు కాదని నిరంతరం ప్రజా కార్మిక సమస్యల పరిష్కారం కోసం పరితపించే ప్రయత్నం చేసేవారని అన్నారు. భవిష్యత్ లో సిఐటియు పార్టీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సమయాన్ని కేటాయించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో సిపిఎం, సీఐటీయూ జిల్లా పట్టణ నాయకులు పాల్గొని పూలమాలవేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ప్రజాపాలనలో అందరికి ఆహార భద్రత సన్నబియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం





**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

వాయిస్... యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి వెంకట రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు నియజక వర్గం నుండి పెద్ద ఎత్తున్న మహిళలు, ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రభుత్వం 2వేల 858 కోట్లు ఖర్చు చేసి ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రతి మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రతి ఒకరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, మహిళల ను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని,ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రారంభించిన ముఖ్యంగా ముందుగా మహిళలకు ప్రాధాన్యం ఇస్తుందని, అందులో భాగంగా మొదటిగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు , ప్రతి ఒక్క కుటుంబానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు ద్వారా ప్రతి ఒక్క అర్హులకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, ప్రతి ఒక్క కుటుంబానికి 500 కే గ్యాస్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్క అర్హులైన పేద కుటుంబానికి ఇంటికి 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క సంక్షేమ కార్యక్రమంలో మహిళలను చైతన్యం పర్చుతూ ముందంజలో ఉండేలా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ప్రభుత్వం వచ్చాక ఎన్నో బ్రిడ్జిలు నిర్మించి ఆలేరు నియోజకవర్గంలో 120 చెరువులు నింపి పంటలు సమృద్ధిగా పండించుకుంటున్నామని అన్నారు. నీళ్లు ,నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు.

## రేషన్ షాప్‌ల ముందు నరేంద్రమోడీ ఫోటో పెట్టకపోతే నిరసనలు చేస్తాం



భీమదేవరపల్లి, ఏప్రిల్ 01,( వాయిస్ టుడే): శ్రీరామోజు శ్రీనివాస్ బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక వింత రాజకీయం కాంగ్రెస్ పార్టీ చేస్తుంది. గత ఐదు సంవత్సరాలుగా ఉచితంగా బియ్యం నరేంద్ర మోడీ ఇస్తుంటే ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ఒక్క కిలో కి 40 రూపాయలు వెచ్చించి ప్రజలకు అందిస్తున్నా నరేంద్ర మోడీ గారి ఫోటో పెట్టకపోవడం కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి,మరియు స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ గారి ఫోటోను మాత్రమే పెట్టడం చాలా బాధాకరం, భీమదేవరపల్లి మండలంలో రేషన్ షాపుల ముందు నరేంద్ర మోడీ గారి ఫోటోలు పెట్టాలని మండల ఎమ్మార్వో గారిని మేము అడగగా మాకు ఎలాంటి ఇన్స్ట్రక్షన్స్ లేవు స్టేట్ గవర్నమెంట్ నుంచి అని చెప్పడం మాకు సమాధానం కూడా కరెక్ట్ గా లేకపోవడం వలన కొన్ని రేషన్ షాపుల ముందు వెళ్లి ఫ్లెక్సీలు తొలగించడం జరిగింది. అదేవిధంగా సానుకూలంగా అర్థం చేసుకున్న రేషన్ డీలర్లతో నరేంద్ర మోడీ గారి ఫోటో పెట్టి కొబ్బరికాయలు కొట్టి ప్రజలకు వివరించడం జరిగింది. ఇప్పటికైనా ప్రజలకు అర్థమయ్యే రీతిలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించాలి తప్ప అధికారం ఉంది కదా అని చెప్పి ప్రజలను మభ్య పెట్టడం కరెక్ట్ కాదు. రాబోయే రోజులలో అన్ని గ్రామాల ముందు నరేంద్ర మోడీ గారి ఫోటో ప్రభుత్వం కేటాయించకపోతే. భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల శాఖ ద్వారా అన్ని రేషన్ షాపుల ముందు ఫోటోలు నరేంద్ర మోడీ గారి పెడతామని కాంగ్రెస్ పార్టీకి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృధ్వీరాజ్ గౌడ్,సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య,ప్రధాన కార్యదర్శి గుండెల్లి సదానందం,మండల ఉపాధ్యక్షులు దొంగల వేణు, ఓబీసీ ముర్చా అధ్యక్షులు దొంగల రాణా ప్రతాప్, శక్తి కేంద్రం ఇన్చార్జులు బైరి సదానందం, శనిగరపు ఐలయ్య, కాలేరు వికాస్, బొల్లంపల్లి శ్యామ్, బొజ్జపురి పృథ్వీరాజ్, కత్తుల విజయ్, పట్ల అఖిల్ తదితరుల పాల్గొన్నారు.



## దేశంలోనే ఉచిత సన్న బియ్యం అందిస్తున్న మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ

**యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జెల రమేష్**

భీమదేవరపల్లి, ఏప్రిల్ 1, (వాయిస్ టుడే ): మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జల రమేష్ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రం కూడా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని మొట్ట మొదటగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో పేదల కడుపులు నింపాలని ఉచితంగా సన్నబియ్యం అందించి పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాలని ప్రతిష్టాత్మకంగా ఇట్టి కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరు ఇట్టి సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజల తరఫున రేవంత్ రెడ్డి గారికి పొన్నం ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వల్లాల రమేష్ సీనియర్ నాయకులు శ్రీరామోజు ముండయ్య చంద్రారెడ్డి గజ్జల సంజు, వల్లాల తిరుపతి మారం సతీష్, రాజయ్య ,కాల్వ సంపత్, రాజు ,పాల్గొన్నారు.

# మానవ జీవితం చాలా విలువైనది ఆ విలువైన జీవితాన్ని సమయాన్ని వృధా చేయకు...

**పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత..**

వాయిస్ టుడే ఏప్రిల్ 01: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం వజ్రఖండి గ్రామంలో 8వ వార్షికోత్సవ ప్రవచన కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి పూజ్యశ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్య గిరి%ü% దేగల్ మడి ఆశ్రమ పిఠాధిపతి) గ్రామం చిల్లపల్లి, కుప్పనగర్ మండలం ఝరాసంగం జిల్లా సంగారెడ్డి వారికీ ఆడపడుచులు నిండు కలిశాలతో, డప్పు చప్పుల్ల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రవచన కార్యక్రమంలో మహారాజ్ మాట్లాడుతూ...

మీకు సమాజంలో మంచి గౌరవం పేరు ఉంది అంటే పది ఊర్ల వాళ్లు మీకు గౌరవం ఇస్తున్నారు అంటే మీ వెనుక గురు ఉన్నారని, ఇజ్జత్ ఇస్తున్నారు అంటే అదే ఇజ్జత్ తోని బతకాలి కానీ మనకు ఆ గురువు చెప్పిన మాటల్లో నడుచుకొని అదే గౌరవంతో ఉండాలి. మనము ఎలాంటి బట్టలు వేసుకున్నాం అని కాదు మన లోపల భక్తి ఉంటే చాలు, మీ నడక బాగుంటే చాలు, మీకు ఎంత ఆస్తి ఉన్న అంతస్తు ఉన్న, పేరు ఖరాబ్ చేసుకోవడానికి ఒక గంట సమయం చాలు రోడ్ల మీద తాగి తందనట అడి, రమ్మీ పత్తలట అడి, షేర్ మార్కెట్ చేసి మీ జిందగీ వెస్ట్ చేసుకోకండి.రోడ్ల మీద హోటలల్ల తిని మీ కుటుంబం రోడ్డున పడేయకండి, ఆ భగవంతుడిని బాట పట్టండి.



నీకు ఎ దేవుడు నచ్చితే వారి నామస్మరణ చేయండి. భగవంతుని నామస్మరణ చేయటం వల్ల మనిషికి ఏ రూపంలో నైనా ముక్తి దొరుకుతుంది. రోజు ధ్యానం చెయ్యాలి, భగవంతుని నామ స్మరణ చేసుకోవాలి. సాదు సత్పురుషుల సేవ చేసుకోవాలి, ఆస్తి అంతస్తులు ఎన్ని ఉన్నా కానీ మనసు సమాధానం ఉండాలి, అప్పుడు శాంతి సమాధానం అనిపిస్తుంది. మనసు సమాధానం కావాలంటే ఏం చేయాలి, మనకు నచ్చిన సాధు సత్పురుషులు గురువులు దగ్గర కూర్చుంటే మనకు శాంతి అనిపిస్తుంది. వాళ్ళ మాట మన చెవిలో పడితే శాంతి అనిపిస్తుంది.

**సంగీత రూపంలో ...**

గురుసేవ మరువాలేను మరచి క్షణం ఉండాలేను... ఈ గుండెలో నిన్నే కొలిచెనో ఓ గురుదేవ...నేను మరచి బ్రతకలేనయ్య ఓ గురుదేవ... ఒక్కసారి పిలిచి నట్టు నన్ను చూసి నవ్వినట్టు ఈ మనసే నిండిపోయెనో ఓ గురుదేవ... జీవితంలో ఎన్ని సంపాదించిన మనతో పాటు ఏవి రావు పేరు ఒక్కటే వస్తుంది మంచి పేరు నలుగురికి దానం చేసే గుణం కలిగి ఉండాలి. గురువుకు గౌరవం ఇవ్వాలి తల్లితండ్రులు తరువాత మనకు మొదట గురువే ప్రత్యేక్ష దైవ స్వరూపం. తల్లిదండ్రులకు అన్నం పెట్టాలి వాళ్లు మనకు జన్మనిచ్చిన తల్లితండ్రులు మనం ఏం ఇచ్చి రుణం తీర్చుకోగలం ఆకలిసినప్పుడు ఇంత అన్నం పెడితే అదే గొప్పగా భవిస్తారు. అనంతరం భక్తులందరికి అన్నప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రవచన కార్యక్రమంలో తెలంగాణ, కర్ణాటక, రాష్ట్రల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనటం జరిగింది.